## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:356 | బుధవారం,జూలై 30, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్

## 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు అధికారులకు సిఎం రేవత్ ఆదేశం





: హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంరాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## ఏనుగుల సంచారంపై వాట్సప్ గ్రూపుల ద్వారా అప్రమత్తం



అమరావతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగు గుంపుల సంచారంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఏనుగులు సంచరించిన విషయం తెలిసిందే. పంప్ హౌస్ వద్ద 11 ఏనుగులు సమీపంలోని పంట పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఏనుగులు సంచరిస్తున్న ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామస్థులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

## విశాఖలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్.. మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు



అమరావతి: రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సమ్మిట్ నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు మంత్రుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మంత్రుల బృందానికి మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రులు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. వసతుల కల్పన, ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో మరో 9 వర్కింగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ: ఏపీ మంత్రి నాదెండ్ల



అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు.
"కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదు"అని మంత్రి నాదెండ్ల తెలిపారు.

## సిఎం రమేశ్ ఇంటికి వెళ్లావా లేదా

»రమేశ్ వ్యాఖ్యలపై ఎందుకు సమాధానం లేదు
»కెటిఆర్‌కు సవాల్ చేసిన మంత్రి సీతక్క



2లో..

## బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల దీక్ష చేస్తా: ఎమ్మెల్సీ కవిత



2లో..

# రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం



రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం

»ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం
»26 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
»మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి



నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు
ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు.

పేజి 2లో ▶



## బీసీ రిజర్వేషన్ల విషయంలో మభ్య పెడుతున్న కాంగ్రెస్

పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపేలా కుట్రలు
ఢిల్లీకి వెళతామని కొత్త డ్రామాలకు తెర లేపారు
ఆగస్ట్ 8న కరీంనగర్ వేదికగా బిసి సభ
మాజీమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రజలను కాంగ్రెస్ మభ్య పెడుతోందని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చివరికి పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్తుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు తిప్పికొట్టాలని కోరారు.

2లో ▶

# సంపాదకీయం

## శోకధ్రువ ప్రపంచంలో గాజాకాష్ఠం

గాజాను తలచుకుంటే తల తిరిగి పడిపోతామేమో, గుండె పగిలి చస్తామేమో నన్న భయంతో ప్రపంచం అటువైపు కన్నెత్తి చూడడం లేదనిపిస్తోంది. ఇరవై మాసాల కాలంలో 70,000 మందిని, అత్యధికంగా పిల్లలను, మహిళలను బలి తీసుకున్న ఇజ్రాయెల్, దాని వెన్ను దన్ను అమెరికా అచ్చోసిన ఆంబోతుల్లా విశ్వం నడివీధుల్లో బోర విరుచుకు తిరుగుతున్నాయి. ఈ ఘన కార్యానికి గాను ట్రంప్‌కి ఈ ఏడాది నోబెల్ బహుమతి ఇవ్వాలని నరహంతకుల్లో నంబర్ వన్ జాబితాలో చేరిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సిఫారసు చేశాడు, పులికి తోడేలు వంత పాడినట్టు!

గాజా నేడొక నరరక్త జీవనది. ఈ రోజుటి లెక్క రేపటికి మాయమై మృతుల కొత్త సంఖ్య తెర మీదికి వస్తున్నది. చైనా, రష్యా సహా ఎవరూ దీనికి అడ్డుకట్ట వేయలేకపోవడం కంటే దయనీయస్థితి ఉండదు. అందుకే గాజాలో ఈ నిరంతర అగ్నివర్షం ఒక కలలా అనిపిస్తున్నది, మనం మానవేతర అమానుష సమాజంలో బతుకుతున్నామనే నమ్మలేని నిజం కళ్లకు కడుతున్నది. ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శనలతో అమెరికా విశ్వవిద్యాలయాలు అట్టుడికిపోతే ట్రంప్ ప్రభుత్వం ఆ ప్రదర్శనలలో పాల్గొన్న విదేశీ విద్యార్థులను బంధించి స్వదేశాలకు పంపించివేయటమే గాక, హార్వర్డ్ వర్సిటీకి నిధులను నిలిపివేసింది. కొలంబియా, కార్నల్, నార్త్ వెస్ట్రన్ వంటి ప్రముఖ కళాశాలలపై కక్షతో వ్యవహరించింది. గాజన్ల రక్తంలో ట్రంప్ తనివితీరా స్నానం చేయడం ఎంతవరకు వెళ్లిందంటే వేలాదిమంది పాలస్తీనియన్లను బలి తీసుకోవడాన్ని ఖండించిన ఐక్యరాజ్యసమితి నియమిత హక్కుల స్వతంత్ర ఉద్యమకారిణి ఫ్రాన్సెస్కా ఆల్బనీస్‌పై అగ్రరాజ్యం ఆంక్షలు విధించింది.

ట్రంప్ రెండోసారి సారథ్యంలో అమెరికా తన పునాది ఆదర్శాలైన స్వేచ్ఛ, అవకాశాలు, ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, సమానత్వం అనే మహత్తర అంశాలకు స్వస్తి చెబుతున్నది. ఒకప్పుడు అలీనోద్యమాన్ని నిర్మించిన ఇండియా ఇప్పుడు ట్రంప్‌కి ఇజ్రాయెల్‌కి దాసోహమంటున్నది. అమానుషాలను ప్రతిఘటించడంలో ప్రపంచం రోజురోజుకీ బలహీనమైపోతున్నది. దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సంఘటితం కాలేకపోతున్న అశక్తత నలువైపులా తాండవిస్తున్నది. దీనికి కారణాలను వెతికి అరికట్టకపోతే పాత రాచరికాలు ఆధునిక రూపంలో తిరిగి పుంజుకునే ప్రమాదం కనిపిస్తున్నది. అప్పుడు నియమబద్ధ అంతర్జాతీయ వ్యవస్థకు అంతిమ దినాలు దాపురిస్తాయి. ట్రంప్ ఆగ్రహ అనుగ్రహాలను బట్టి ప్రతి ఒక్కరూ బతకవలసి వస్తుంది. ట్రిగ్గర్ మీద వేలుపెట్టి దేశదేశాలను భయపెడుతున్న ట్రంప్ విధానాలను అదుపులో ఉంచే దిశగా మానవాళి లోతుగా ఆలోచించాలి. జనరల్ అసెంబ్లీ అభీష్టాన్ని కాలరాసే భద్రతామండలికి శాశ్వతంగా తెరపడాలి.

బలవంతులు యూదు మత విశ్వాసాల ఆధారంగా ఇజ్రాయెల్ దేశానికి పాలస్తీనాలో ఉనికి కల్పించినప్పుడు అరబ్ దేశాలు సంఘటితంగా ప్రతిఘటించాయి. ఈజిప్ట్, సిరియా, లెబనాన్, ఇరాక్‌లు అరబ్ లీగ్ పతాకం కింద పోరాడాయి. అటువంటి అరబ్ ఐక్యత ఇప్పుడు గాలికి పేలపిండి అయిపోయింది. వాస్తవానికి యూదులకు అవసరమైన దానికంటే ఎక్కువ పాలస్తీనా భూభాగాన్ని మొదట్లోనే వారికి కట్టబెట్టారు. అప్పట్లో పాలస్తీనా జనాభాలో సగం మంది కంటే తక్కువమందిగా ఉన్న యూదులకు సగం పాలస్తీనా కంటే ఎక్కువ భూభాగం లభించింది. 1967లో ఆరు రోజుల యుద్ధంలో ఇజ్రాయెల్ తన భూభాగాన్ని విశేషంగా విస్తరించుకున్నది. జోర్డాన్, ఈజిప్ట్, సిరియాలలో భాగాలను, జెరూసలేం పాత నగరాన్ని, సినాయి ద్వీపకల్పాన్ని, గాజాను, జోర్డాన్ నది పశ్చిమ తీరాన్ని, గోలాన్ హెయిట్స్‌ను దురాక్రమించుకున్నది. అగ్గికి ఆజ్యంలా టెల్ అవివ్‌కి బదులు జెరూసలేంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించి అమెరికా తన రాయబార కార్యాలయాన్ని అక్కడికి తరలించింది.

ఇజ్రాయెల్ పుట్టినప్పటి నుంచి ఇంతవరకు అమెరికా దానికి చేసిన సాయం 300 బిలియన్ డాలర్ల దాకా ఉంటుంది. ఇందులో ఎక్కువ భాగం సైనిక సాయమే. 2023 అక్టోబర్ 7న హమాస్ మెరుపు దాడి చేసిన తర్వాత ఇజ్రాయెల్‌కు అమెరికా చేసిన అదనపు సైనిక సాయం విలువ 4.86 బిలియన్ డాలర్లు. మరొక సమాచారం ప్రకారం 2023 అక్టోబర్ 7 అనంతరం ఇజ్రాయెల్‌కు అమెరికా 17.19 బిలియన్ డాలర్ల సైనిక సాయం అందించడానికి నిర్ణయించింది. ఈ పొగరుతో ఇజ్రాయెల్ ఒక్క పాలస్తీనియన్ల పైనే కాదు ఇతర అరబ్ దేశాలపైనా దాడులకు దిగుతోంది. తాజాగా, సిరియాలోని డ్రుజ్ అనే మైనారిటీ వర్గంతో శాంతి చర్చలు విఫలం కావడంతో ఆ వర్గానికి దన్నుగా, సిరియా రాజధాని డమాస్కస్ పైనే ఇజ్రాయెల్ దాడులు చేపట్టింది. ఇటీవలనే ఇరాన్ నాయకులను కొందరిని హతమార్చిన అమెరికా ఇంతకుముందు 2020 జనవరిలో ట్రంప్ మొదటి విడత పరిపాలనా కాలంలో ఇరాన్ ముఖ్య సైనికాధికారి సోలేమానిని డ్రోన్ దాడి ద్వారా హతమార్చింది. మొన్న మొన్న మరికొందరు కీలక ఇరాన్ అధికారులను పొట్టనపెట్టుకున్నది. దేశాధినేత అలీ ఖమేనీనే హతమార్చాలని చూసింది. ఆయన కొన్ని రోజులు బంకర్‌లో తల దాచుకున్నారు. ఏ దేశ సార్వభౌమాధికార పరిధులనూ గౌరవించే సంస్కారం, మర్యాద అమెరికాకు లేవు. దానిని, దాని విష పుత్రిక ఇజ్రాయెల్‌నూ ఎదుర్కోడం దక్షిణాసియా దేశాలకు సాధ్యం కాదు. అక్కడి పాలకులు తమ ప్రజల్లోని పోరాట శక్తిని తామే చంపివేస్తున్నారు. దీనికి తోడు అంతటా ఆవహించిన పెట్టుబడిదారీ మారణాస్త్రమైన వినియోగ సంస్కృతి అక్కడా వేళ్లూనుకున్నది.

వాస్తవానికి ప్రపంచ ఆయిల్ నిల్వలలో అధిక శాతం ఉన్న పశ్చిమాసియా దేశాలు ఆర్థికంగా అత్యంత బలసంపన్నమైనవి. ప్రపంచ చమురు నిల్వల్లో 60 శాతం వరకు పశ్చిమాసియాలో ఉన్నాయని కొన్ని అంచనాలు చెబుతున్నాయి. అత్యధికంగా ఆయిల్ నిల్వలున్నది సౌదీ అరేబియా కాగా దానికి చేరువలో ఆ తర్వాత స్థానంలో ఇరాన్ ఉన్నది. ఇంకా ఇరాక్, కువైట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కతర్, ఒమన్ తదితర దేశాల్లో ఆయిల్ నిల్వలు దండిగా ఉన్నాయి. ఇంత ఆర్థిక శక్తి ఉన్నందుకు, ఇందుకు తగ్గట్టు పరిశోధన రంగంలో ముందుండి అంతర్గత విబేధాలు లేకుండా ఉండి ఉంటే పశ్చిమాసియా దేశాలు అమెరికా సహా మొత్తం ప్రపంచాన్ని చెప్పుచేతల్లో ఉంచుకోగలిగేవి. ప్రధాన ఆయిల్ ఉత్పత్తి దేశాలు సౌదీ, ఇరాన్‌ల మధ్య నిన్న మొన్నటి వరకు వైషమ్యాలు తీవ్ర స్థాయిలో ఉండేవి. ఈ రెండింటి మధ్య గల సున్నీ (సౌదీ) షియా (ఇరాన్) తేడాలను అమెరికా వాడుకుంటూ వచ్చింది. సౌదీ అరేబియా అమెరికా జేబులో బొమ్మగా అమరిపోతే అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇరాన్ సవాలుగా నిలబడింది. చైనా చొరవతో ఇటీవలనే ఈ రెండు దిగ్గజ దేశాలు దగ్గర అవుతుండడం మంచి పరిణామం.ఒకవైపు ఆయుధ బలంతో ఇంకోవైపు సుంకాల అంకుశాలతో ట్రంప్ దేశ దేశాలను వణికిస్తున్నాడు. ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమాన్ని అడ్డుకునే నెపంతో అమెరికా దానిపై ఆంక్షలు విధించి దాడులకు తెగబడుతున్నది. ఇంకోవైపు అరబ్ దేశాలు ఇజ్రాయెల్‌కు లొంగిపోయేలా చేసే ఎత్తుగడను పాటిస్తున్నది. ఈజిప్ట్ -ఇజ్రాయెల్ మధ్య అమెరికా ప్రోత్సాహంతో 1977లోనే శాంతి ఒప్పందం కుదిరింది. అప్పుడు ఈజిప్ట్ అధినేత అన్వర్ సాదత్ ఒక గొప్ప సత్యాన్ని చెప్పాడు. "మధ్య (దక్షిణాసియా) ప్రాచ్యంలో 99శాతం కార్డులు వాషింగ్టన్ చేతుల్లో ఉన్నాయి. సోవియట్ యూనియన్ కుప్పకూలడం ఆ ప్రాంతాన్నంతటినీ అమెరికా చెప్పుచేతల్లోకి నెట్టివేసింది" అని

## బీసీ బిల్లు సాధన కోసం 72 గంటల దీక్ష చేస్తా: ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీసీ బిల్లు ఎంత అవసరమో దేశానికి చాటి చెప్పేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్టు తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. బీసీ బిల్లు సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు దీక్ష చేయనున్నట్టు చెప్పారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అన్ని పార్టీలతో వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో తలపెట్టిన ధర్నా కేవలం బిహార్ ఎన్నికలను దృష్టి పెట్టుకుని చేస్తున్న డ్రామా అని విమర్శించారు. బీసీ బిల్లు విషయంలో చేయాల్సిన పని చేయకుండా కాంగ్రెస్ పార్టీ సాగదీత ధోరణి అవలంభిస్తోందని మండిపడ్డారు. భాజపా నేతలు బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు.

## అక్కను హత్య చేసిన తమ్ముడు అరెస్టు




కొత్తూరు: తల్లిదండ్రులు వద్దన్న వ్యక్తితో మాట్లాడుతోందని అక్కను హత మార్చిన తమ్ముడిని రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు మండలం పెంజర్లకు చెందిన దేశాల రాఘవేందర్‌కు రుచిత, రోహిత్ సంతానం. రుచిత డిగ్రీ పూర్తి చేసే ఇంటి వద్ద ఉండగా కుమారుడు రోహిత్ ఓ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. రుచిత, అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేశ్ గతకొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. విషయం యువతి తల్లిదండ్రులకు తెలియడంతో పంచాయితీ పెట్టి దినేశ్‌ను మందలించారు. సోమవారం తల్లిదండ్రులు పనికి వెళ్లగా.. ఇంట్లో రుచిత, ఆమె సోదరుడు రోహిత్ మాత్రమే ఉన్నారు. ఆ సమయంలో దినేశ్‌తో రుచిత మాట్లాడటాన్ని గమనించిన రోహిత్.. సోదరిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో గొడవకు దిగి ఆమె గొంతుకు వైరు బిగించి హత్య చేశాడు. కుమారుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ తండ్రి రాఘవేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో మంగళవారం కొత్తూరు టౌన్‌లోని పెంజర్ల క్రాస్ రోడ్డు వద్ద రోహిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. దినేశ్‌తో అక్క తరచూ ఫోన్‌లో మాట్లాడుతోందనే హత్య చేసినట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. దీంతో పోలీసులు అతడిని రిమాండ్‌కు తరలించారు.

## మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు: ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్




హైదరాబాద్: మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే ఎవరైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఛైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రమణియన్ అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్‌హెచ్‌ఆర్‌సీ పనిచేస్తుందని చెప్పారు. లగచర్ల ఘటన, గురుకుల పాఠశాల విద్యార్థుల విషయంపై భారత రాష్ట్ర సమితి నేతలు ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. తమ పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎమ్మెల్సీ శ్రవణ్, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, పట్నం నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ వి.రామసుబ్రమణియన్ మాట్లాడారు."అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. రాష్ట్రానికి చెందిన 106 కేసులను పరిష్కరించాం. సీఎస్, డీజీపీ, జైళ్ల శాఖ డీజీ, అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించాం. రైతుల సమస్యలు, మహిళలు, చిన్నారులపై దాడులు, దివ్యాంగుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నాం. వసతిగృహాల్లో సౌకర్యాలలేమిపై అధికారులను ప్రశ్నించాం. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని.. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో ఇవ్వాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించాం. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవాలను బట్టి సుమోటోగా విచారణ చేపడుతున్నాం. పోలీస్, జ్యుడీషియల్ కస్టడీలో మృతి చెందిన ఘటనల్లో ప్రత్యేకంగా దర్యాప్తు చేయిస్తున్నాం. సహజ మరణమా?అధికారులు కారణమా? అనే విషయాలపై దర్యాప్తు చేయిస్తాం. పోలీసు, జైలు అధికారుల తప్పిదం ఉంటే చర్యలకు సిపార్సు చేస్తున్నాం. ఎన్‌హెచ్‌ఆర్‌సీలో 34,865 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో తెలంగాణకు సంబంధించి కేసులు 780 ఉన్నాయి" అని జస్టిస్ వి.రామసుబ్రమణియన్ తెలిపారు.

## సికింద్రాబాద్‌లోని ఇండియన్ స్పెర్మ్ టెక్‌లో పోలీసుల తనిఖీలు

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని ఇండియన్ స్పెర్మ్ టెక్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. క్లూస్ టీమ్ సహాయంతో గోపాలపురం పోలీసులు ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. పలువురి నుంచి సేకరించిన వీర్యకణాలకు సంబంధించిన మూడు డబ్బాలు, ఆధార్ కార్డులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిగా ఉన్న పంకజ్‌ను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు.ఇటీవల సృష్టి టెస్టు ట్యూబ్ బేబీ సెంటర్ అక్రమాలు బయటపడిన నేపథ్యంలో ఇండియన్ స్మెర్మ్ టెక్‌లో రోజువారీ కూలీలు, యాచకులు, పాదచారులకు కమీషన్ ఇచ్చి వీర్య కణాలు, అండాలను సేకరిస్తున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు.

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

మొదటిపేజీ తరువాయి

2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## సిఎం రమేశ్ ఇంటికి వెళ్లావా లేదా

మొదటిపేజీ తరువాయి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కెటిఆర్ ఎందుకు స్పష్టత ఇవ్వడంలేదని అడిగారు. కెటిఆర్ అబద్దాలకోరు అనేది సిఎం రమేష్ మాటల్లో తెలుస్తుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు కాలేదని కెటిఆర్ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కశాతం ఓట్లు తేడా వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓట్లన్నీ బిజెపికి వెళ్లాయని.. కెటిఆర్ గుండెపై చేయి వేసుకొని ఈ విషయంపై క్లారిటీ- ఇవ్వాలని సీతక్క డిమాండ్ చేశారు. లిక్కర్ స్కామ్‌లో ఎంఎల్‌సి కవిత అరెస్టు తరువాత తన ఇంటికి కెటిఆర్ వచ్చారని రాజ్యసభ ఎంపి సిఎం రమేష్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కవితను విడుదల చేస్తే బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేస్తానన్నారని సిఎం రమేష్ మీడియాతో చెప్పారు. తన వల్లే కెటిఆర్గెలిచారని రమేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయని తనకు సంస్కారం అడ్డువస్తుందన్నారు. కవిత అరెస్ట్ తర్వాత నువ్వే నా ఇంటికి వచ్చావు. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని అప్పుడే చెప్పావు. కవితను విడుదల చేస్తే బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానని నువ్వు చెప్పిన విషయం మరిచిపోయావా? అని ప్రశ్నించారు. అలాగే, 'నా వల్లే నువ్వు ఎన్నికల్లో గెలిచావు. కేవలం 300 ఓట్ల మెజారిటీతో గెలిచిన విషయం నీకు తెలుసు. నీ గురించి చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి, కానీ నా సంస్కారం అడ్డువస్తోందని సీఎం రమేష్ అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతారనేది ఎంపీ రమేష్ మాటల్లో చూశాం.. ఎన్ని అబద్ధాలు చెప్పినా.. కొద్దీ రోజుల్లో నిజం తెలుస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు.

## బీసీ రిజర్వేషన్ల విషయంలో మభ్య పెడుతున్న కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి



మాజీ స్పీకర్ మధుసూదనాచారి, పార్టీ నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. ఎలా చేస్తారని అప్పుడు అడిగితే మా వ్యూహం మాకు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెపమంతా భాజపా, భారత రాష్ట్ర సమితిపై నెట్టేస్తోంది. 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల విషయంలో బీసీలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. భారత రాష్ట్ర సమితి తరఫున కూడా రాష్ట్రపతిని కలిసి.. 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరతాం. అధికార యంత్రాంగంలోనూ కీలకమైన స్థానాలను ఓ అగ్రవర్ణం వారికే ఇచ్చారు. కార్పొరేషన్ పదవుల్లో సగం బీసీలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తలసాని డిమాండ్ చేశారు. ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు- ఈ సదర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడి గా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే చట్టబద్ధత లభిస్తుందని అసెంబ్లీలో తాము స్పష్టం చేసినం. అమలు కాదని తెలిసే కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్య పెడుతుందన్నారు. ఢిల్లీలో ధర్నా చేస్తామనడం కొత్త డ్రామాకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాము. మీ చేతుల్లోనే ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీలో 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయరు. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా బీసీలను అణచివేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చిన వికలాంగుల పింఛన్ మోసం .

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )
ఆగస్టు 13న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే వృద్ధుల వితంతువుల వికలాంగుల ఇతర సామాజిక పింఛన్ దారుల మహా గర్జన సదస్సుకు భువనగిరి జిల్లా నుంచి లక్షలాదిగా తరలిరావాలని భువనగిరి మండలం నందనం గ్రామ చేయూత పింఛన్ దారుల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి ఆగస్టు 13 లోగ పింఛన్లు పెంచకుంటే హస్తం పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అంతం చేసేలా ఉద్యమిస్తామని వెల్లడి. ఆగస్టు 13న పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిక రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఎల్బీ స్టేడియంలో జరిగే వృద్ధుల వితంతువుల వికలాంగుల గీతా కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల మరియు ఇతర సామాజిక పింఛన్ దారుల పెన్షన్ పెంపుకై జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సదస్సుకు భువనగిరి జిల్లా నుంచి లక్షలాదిగా చేయూత పెన్షన్ దారులు తరలి రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు మంగళవారం భువనగిరి మండలం నందనం గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన చేయూత పింఛన్ దారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక సభల్లో అనేక వేదికల్లో తన కాంగ్రెస్ పార్టీ



మేనిఫెస్టో లోను అధికారంలోకి వచ్చిన నెల నుంచే రాష్ట్రంలో వృద్ధుల వితంతువుల గీతా కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల చేనేత కార్మికుల మరియు ఇతర సామాజిక పింఛన్లను 4000 వేలకు పెంచుతామని వికలాంగుల పెన్షన్లను 6000 పెంచుతామని చెప్పి పెన్షన్ దారుల ఓట్లను కొల్లగొట్టి అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయిన పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు నేటికీ పింఛన్లు పెంచకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉండి దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6000 పింఛన్ ఇవ్వడంతో పాటు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమంతవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలల తన పరిపాలనలో వికలాంగుల సమాజానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్రంలో నూతన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు సైతం కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పింఛన్లనే ఇస్తూ తమ కాంగ్రెస్ పాలన ప్రజల పాలన ప్రజాపాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు నిరసిస్తూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు వృద్ధులు వితంతువులు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేనేత కార్మికులకు ఇతర సామాజిక పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పింఛన్లు పెంచాలని వికలాంగుల ఆత్మ బంధువు ఆరోగ్యశ్రీ స్ఫూర్తిదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో ఆగస్టు 13న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వికలాంగుల చేయూత పింఛన్దారుల మహాగర్జన సదస్సుకు భువనగిరి జిల్లా నుంచి చేయూత పెన్షన్ దారులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బా రామకృష్ణ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇంచార్జ్ పల్లెల సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు బిర్రు దినేష్ మాదిగ వికలాంగుల సంఘం మహిళ నాయకురాలు మంగమ్మ పలువురు వృద్ధులు వితంతువులు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రం కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ రేషన్ కార్డులు పంపిణీ మంత్రి వివేక్ వెంకటస్వామి.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )
సిద్ధిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల కేంద్రం లోని ముదిరాజ్ పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డులు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, పార్టీ ప్రకటించిన ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, సిద్ధిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు అలాగే, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లక్షల రేషన్ కార్డులు జారీ చేశామని పేర్కొన్నారు. పేదలకు అవసరమైన ప్రతి పథకాన్ని అందించేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు రేషన్ కార్డు లబ్ధిదారులు భారీగా పాల్గొన్నారు.





# కష్టపడి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి చేశాము నిరుద్యోగులకు ఉద్యోగులు వస్తాయని కేవలం 5089 ఉద్యోగులు మాత్రమే.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చింది కేవలం 5,089 ఉద్యోగాలు మాత్రమే కష్టపడి రేవంత్ రెడ్డిని గెలిపిస్తే ఆయన నియామక పత్రాలు ఇచ్చుకుంట. పత్రాల సీఎం అయ్యిండు గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టాల్సింది ఎంపీ ఎలక్షన్స్ ముందు పబ్లిసిటీ కోసం గురుకుల ఉద్యోగులకు పత్రాలు ఇచ్చి, ఇప్పటి వరకు వాళ్లను పట్టించుకోలేదు ఎన్నో సార్లు మీ ఇల్లు ముట్టడించినా వాళ్ల గురించి ఆలోచించలేదు 2,500 గురుకుల ఉద్యోగుల కుటుంబాలను నాశనం చేసింది రేవంత్ రెడ్డి

# కోరుట్ల ఎస్ బీ ఐ శాఖ చీఫ్ మేనేజర్ ను సన్మానించిన మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను మంగళవారం రోజున ఆకస్మికంగా కోరుట్ల పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా .ఎస్ బీ ఐ. కోరుట్ల శాఖ చీఫ్ మేనేజర్ పెండ్యాల మహేశ్ చంద్ర మరియు పోడేటి సత్యనారాయణ గౌడ్ లు మొట్ట మొదటి సారిగా కళాశాలను సందర్శించిన నేపథ్యంలో ఆ కళాశాల సిబ్బంది వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి,సత్కరించారు. సందర్భంగా బ్యాంకు



చీఫ్ మేనేజర్ మహేశ్ చంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు ఇల్లు నిర్మాణాలు, వివిధ వాహనాల కొనుగోళ్ళు,వ్యక్తిగత రుణాలు వంటి అన్ని రకాల రుణాలను తమ బ్యాంకు మంజూరు చేస్తుందని, సిబిల్ స్కోర్ ఆధారంగా ఆ రుణాలకు వడ్డీ రేట్లను నిర్ణయించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ మేనేజర్ పెండ్యాల మహేశ్ చంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. బ్యాంకులు మాత్రం రెండవ శనివారం పని చేసేటట్లు చూడాలని,అప్పుడే ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని కళాశాల సిబ్బంది బ్యాంకు చీఫ్ మేనేజర్ కు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య, తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ.మనోజ్ కుమార్ లతో పాటు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారాలు మారిన మారని దళిత విద్యార్థుల బతుకులు

- డీవీకే రోడ్డు శాంతినగర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఘోష
- అన్నం కూడా సరిగా పెట్టలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందా
- 20 రూపాయల పెరుగు తో 80 మంది విద్యార్థులకు మజ్జిగ
- హాస్టల్లో ఒకే ఒక్క బాత్రూం 80 మంది వాడుక
- మూడు రోజుల నుంచి అన్నం కూడా తినకుండా ఉన్న విద్యార్థులు
- సంవత్సరం నుంచి ఇదే తంతు





జన సముద్రం న్యూస్ జులై 30.నల్గొండ జిల్లా
డీవీకే రోడ్డు శాంతినగర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఘోష. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరాశన చేశారు మౌలిక సదుపాయాలు కల్పించకుండా 20 రూపాయల పెరుగుతో 80 మంది విద్యార్థులకు మజ్జిగ పెడుతున్నారని.హాస్టల్లో ఒకే ఒక్క బాత్రూం 80 మంది వాడుతున్నామని వాపోయారు మూడు రోజుల నుంచి అన్నం కూడా సరిగా తినకుండా ఉన్నామని మింగుడు పడటం లేదని అందుకోసమే నేరుగా జిల్లా కలెక్టర్ ను కలిసి మా సమస్యలను పరిష్కరించలని అడగడానికి వచ్చామని తెలిపారు వేరే బిల్డింగ్లో హాస్టల్ మారుస్తాం అంటుర్రే తప్ప ఏ ఒక్క అధికారి వచ్చి మా సమస్యలు పరిష్కరించడం లేదు.జిల్లా కలెక్టర్ వెంటనే మా సమస్యను పరిష్కరించేంతవరకు విశ్రమించేది లేదు అంటున్న విద్యార్థులు జిల్లా కలెక్టర్ ను కలవడానికి ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చిన విద్యార్థులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థులు నిరాసన చేశారు

# బీసీలకు కాంగ్రెస్ వెన్నుపోటు ఆఖరి డ్రామాగా ఆర్డినెన్స్

- చట్టపరంగా చెల్లుబాటు కాదని తెలిసి దులిపేసుకునే ప్రయత్నం
- స్థానిక సంస్థల్లో గెలుపు కోసమే బీసీలతో చర్చలు.బి ఎస్ పి.చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య

జనసముద్రం న్యూస్ జూలై 30 నల్గొండ జిల్లా. చింతపల్లి
42% రిజర్వేషన్ కోటా విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను నమ్మించి గొంతు కోస్తుందని.బి ఎస్ పి.పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ కోటా విషయంలో చట్టబద్ధత కల్పించకుండా కేవలం ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం



బీసీలను మోసం చేయడమే అవుతుంది అన్నారు.ఆర్డినెన్స్ ద్వారా సమస్య పరిష్కారం అయితే అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలతో పాటు అసెంబ్లీ మరియు పార్లమెంటులో 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42% బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ 9లో చేర్చేలాగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు 42 శాతం బీసీ రిజర్వేషన్లు షెడ్యూల్ 9 లో చేర్చలేము అన్న మాటలను ముదిగొండ మొగులయ్య తీవ్రంగా వ్యతిరేకించారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేనప్పుడు.ఈ డబ్ల్యూ ఎఫ్.రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ప్రశ్నించారు.10 శాతం లేని అగ్రవర్ణాలకి 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 50% నీకి పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరు అని నిలదీశారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలు. ఎస్ సి. ఎస్ టి. బీసీ లను ఓట్ల కోసం వాడుకోవడం తప్ప వాళ్లకు ఎలాంటి మేలు చేయవని ఆరోపించారు బలహీన వర్గాలైన ఎస్ సి.ఎస్ టి. బీసీ. లు అభివృద్ధి చెందాలంటే కేవలం బి ఎస్ పి తోనే సాధ్యమని, గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీసీలకు 70 సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ.బి ఎస్ పి మాత్రమే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా బహుజన వర్గాలు మేల్కొని వాళ్ళ అభివృద్ధి కోసం సంఘటితమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు గాలి ప్రకాష్ చింతపల్లి మండల నాయకులు రామావత్ రమేష్ నాయక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కూల్చివేతపై విచారణ

కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూలై 30 (జన సముద్రం)
మెట్ పల్లి: ఇబ్రహీంపట్నం మండలంలోని గోధురు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన సంజీవ్ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపీ ఓ రామకృష్ణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజీని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడం తో, యధా విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఎంపీ ఓ రామకృష్ణ వెంట గోదురు గ్రామ కార్యదర్శి మహమ్మద్ అర్షద్ కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు



# పెద్దవూర మండలం కోమటికుంట తండాలో మిషన్ భగీరథ 5000 లీటర్ల వాటర్ ట్యాంక్ ధ్వంసం

జన సముద్రం న్యూస్ రిలే 30 నల్గొండ జిల్లా. పెద్దవూర
గత ఐదు సంవత్సరాల క్రితం ఇంటింటి నల్ల కోసం గవర్నమెంట్ ట్యాంక్ ని నిర్మించింది ఆ తండావాసులు ప్రతి రోజు నీళ్లు తాగడానికి, కాలకృత్యాలకు వినియోగిస్తున్నారు.రాత్రి సమయం 12 నుంచి 1:00 రాత్రి సమయంలో ట్యాంక్ ని ధ్వంసం చేశారు.ప్రభుత్వం నిర్మించిన వాటర్ ట్యాంకును ఎలాంటి పర్మిషన్ లేకుండా ధ్వంసం చేయడమేంటి అని తండా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అదే తండా చెందిన ఇద్దరు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందనే సాకుతో అదే ప్లేస్ లో



నిర్మించాలని ట్యాంకు కూలగొట్టామని చెప్తున్నారనీ గ్రామస్తులు వెల్లడిచారు కానీ ఆ ప్లేసు ప్రభుత్వ భూమి కాబట్టే అక్కడ ట్యాంక్ నిర్మాణం గత ప్రభుత్వం నిర్మించిందని తండావాసులు చెబుతున్నారు.తక్షణమే మంచినీళ్ల ట్యాంకు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి.ఇంత జరుగుతున్న సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి వారి మీద చర్యలు తీసుకోకపోవడం గమనార్థం.ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి సిద్ధమని వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జులై 29
హుజురాబాద్ పట్టణంలోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు జరిగాయి. నాగ పంచమి సందర్భంగా దేవాలయానికి మంగళవారం ఉదయం భక్తులు పోటెత్తారు. నాగేంద్ర స్వామి దేవాలయంలో తెల్లవారుజామున పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవాలయంలో పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్

- లబ్ధిదారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలా హుజురాబాద్ , జమ్మికుంట పట్టణాల పరిధిల చెక్కుల పంపిణీ



**జనసముద్రం న్యూస్ న్యూస్ జూలై 29 హుజురాబాద్**

పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలై ఇబ్బందులు పడ్డ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు ఆందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలు,2 పట్టణాలు కలిపి 147 మంది లబ్ధిదారులకు 51,14,000/- విలువ చేసే చెక్కులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని, చెక్కుల పంపిణీ చేయడంలో అలసత్వం వహిస్తున్న కౌశిక్ రెడ్డి తన విధానం మార్చుకోవాలని సూచించారు.ప్రోటోకాల్ అని రెచ్చిపోయే కౌశిక్ రెడ్డి,చెక్కులు ఇచ్చే క్రమంలో సీఎం ఫోటో కట్ చేసి ఇవ్వడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.

**ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని,ప్రజా ఆమోదయోగ్య సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో మొదటి స్థాయిలో నిలుస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.కాంగ్రెస్ పథకాలే రాబోయే స్థానిక పోరులో మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ లు, డైరెక్టర్లు, దేవస్థాన చైర్మెన్ లు సీనియర్ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడపర్తిలో వ్యక్తి దారుణహత్య"





**భువనగిరి రూరల్ జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

పరిధిలోని వడపర్తిలో వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. గత మంగళవారం సాయంత్రం తోటకూరి భాను అనే వ్యక్తిని వడపర్తి గ్రామానికి చెందిన కొంతమంది వరుసకు అన్నదమ్ములు అవుతారు. గొడ్డలితో నరకడంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు చనిపోవడం జరిగింది. అంతకుముందే భూమికీ సంబంధించిన పంచాయతీ ఉండటంతో గత మంగళవారం కావాలని పంచాయతీ పెట్టుకుని మృతిని అన్నా మల్లయ్య పై తోటకూరి మల్లెష్ తండ్రి బాల నర్సయ్య ఇంకొంత మందితో కలిసి పంచాయతీ పెట్టుకోకా తోటకూరి బాలయ్య కుమారుడు అజయ్ మృతుడి మల్లేష్ ను బైక్ మీద ఎక్కించుకుని పంచాయతీ జరిగిన స్థలంలో తీసుకుని వెళ్లగా కావాలనే ఉద్దేశంతో మల్లేష్ అనే వ్యక్తి తమ అమ్మ శంకరమ్మ తోటి గొడల్లి తెపిపించుకొని వెనుకనుండి వచ్చి ఎలాంటి సంబంధం లేని భాను పై దాడి చేయడంతో హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బందువులు తెలిపారు. భాను మృతికి కారణమైన తోటకూరి మల్లేషం తండ్రి బాల నర్సయ్య, తోటకూరి సరమంద తండ్రి....తౌటకూరి బాలయ్య తండ్రి బాల నర్సయ్య, తోటకూరి అజయ్ తండ్రి బాలయ్య, శంకరమ్మ భర్త బాల నర్సయ్య లపై క్రీమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగ మృతుని భార్య శ్రీలత ఇద్దరు కుమారులు అనిల్ కుమార్, కన్నయ్య ,లు ఉన్నారు.

# భూభారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా అనే అంశంపై నిర్వహిస్తున్న చర్చా వేదికను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.30) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

భాంచన్ దొర నీకాళ్ళు మొక్కుతానన్న బక్కజిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి దొరలను,జాగిరి దారులను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలను,ప్రజలను విముక్తి చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1వ తేదీన సుందరయ్య భవన్,భువనగిరిలో "భూభారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా " అనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చర్చా వేదిక "లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి,కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆనాడు కృష్ణమూర్తి భూమిలేని పేదలందరికీ భూమి దక్కాలని పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాడి భూమి పంచినాడని అన్నారు.నేడు పాలకులు చట్టాల్లో అనేక మార్పులు తెచ్చి మళ్ళీ భూస్వాములకు వివిధ రకాలుగా వందల ఎకరాల భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు.నేటికి నూటికి 50% పైగా పేదలకు సెంటు భూమి లేని వారు అన్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఉండడానికి ఇల్లు లేదు, దున్నుకొని జీవించడానికి సాగు భూమి లేదు,చనిపోతే బొంద పెట్టడానికి కూడా ఆరడుగుల స్థలముకు నోచుకోని నిరుబాగ్య నిరుపేదలు వేలాది మంది ఉన్నారని,వీరందరికీ ప్రభుత్వాలు మిగులు భూములు పంచాలని డిమాండ్ చేశారు.ఈ చర్చా వేదిక సందర్భంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూముల పట్టాల ఇవ్వాలని,జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని,పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని చర్చిస్తామని,ఈ చర్చావే ప్రజాసంఘాల బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కవులు,కళాకారులు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా యాదగిరి, నర్సింహ కోరారు.

# వైభవంగా మంగళ గౌరీ వ్రతం





**జనసముద్రం న్యూస్, కోహెడ, జూలై 29:( కోహెడ ప్రసాదరావు)**

శ్రావణ మాసం పవిత్ర మంగళవారం పర్వదినం పురస్కరించుకొని మంగళ గౌరీ వ్రతం వేడుక లు వైభవంగాను, ఘనంగానే జరిగాయి. పెళ్లయిన స్త్రీ ఐదు సంవత్సరముల వరకు శ్రావణమాసంలో వచ్చే ప్రతి మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. వివాహిత స్త్రీ తన సౌభాగ్యం, సంతానం కోసం, భర్త, కుటుంబ సంక్షేమం కై ఈ మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తుంది. వివాహ ప్రక్రియలో భాగంగా జరిపే నాగవెల్లి కార్యక్రమంలో గౌరీ పూజ జరిపించడం ద్వారా ఈ వ్రతాన్ని జరుపుకునే భాగ్యం వివాహితకు లభ్యమవుతుంది. వ్రతాచరణలో భాగంగా గౌరీ దేవిని ఆరాధించడం, వరి పిండి పాలు కలిపి తయారు చేసిన 13 జ్యోతులు వెలిగించడం, పైగా నోముకునే స్త్రీ కొడవలిని వెలుగుతున్న జ్యోతి అంటి పెట్టగా వచ్చే నల్లటి కాటుకను తాను కంటికి ధరించి, ముత్తైదువులకు సహితం అందివ్వడం అలాగే సౌభాగ్యం కోసం ఈ వ్రతం ఆచరించిన స్త్రీ ఆచరించని మంగళ గౌరీ కథ ప్రధాన. ఓ వ్యక్తి అల్పాయుష్కుడు అయినప్పటికీని తన భార్య చేసిన మంగళ గౌరీ వ్రతం వల్ల దీర్ఘాయుష్మంతుడై, సంతానవంతుడై సుఖవంతుడైన వైనంఅందులో ఉంది. వివాహిత స్త్రీ అటు పుట్టింటికి, ఇటు మెట్టినింటికి శుభాన్ని కోరుతూ జరపే ఈ వ్రతాచరణలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలో రామక రవీందర్, రామక మోహన్- జ్యోత్స్న ల గృహంలో వాసాలమర్రి శ్రీ ఫణి నితిన్ దంపతులు మంగళవారం రోజు వైభవంగా ఈ మంగళ గౌరీ వ్రతం జరుపుకోన్నారు. వైదిక పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. అనంతరం ముత్తయిదువులకు కనుములు, పండ్లు వాయనంగా ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి శ్రీనివాస్ శర్మ శైలజా దంపతులు, సీతారాం శర్మ వసుధ, చంద్రకంటి రమేష్ శర్మ మంజుల, కోటా నరసింహమూర్తి శర్మ శ్రీదేవి, కోహెడ ప్రసాద్ రావు శర్మ జ్యోతి, నేదునూ రి వివేకవర్ధన్ శర్మ రాజేశ్వరి, పార్నంది సాయి శర్మ మానస, రామోజీల రోహిణి ప్రసాద్ శర్మ, రామక భూజాత, రామక శ్రీకరి, రామక శ్రీనిధి, అక్షిత, రుద్రాన్ష్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కేటాయింపుల్లో దాగుడుమూతలు తగదు.

- పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల నర్సు హనుమండ్ల యాదవ్



**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూలై 30 (జన సముద్రం)**

మెట్ పల్లి ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియాను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రోళ్ల నర్సు హనుమన్లయాదవ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, నర్సక్కలు మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎరువుల కేటాయింపుల్లో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రానికి అందాల్సిన యూరియా కోటాలో కోత విధించి కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టిస్తుందని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం రైతాంగాన్ని ఆగం చేయొద్దని కోరారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు సైతం యూరియా పై నెలకొన్న పరిస్థితి, రైతుల ఇబ్బందులను ఇదివరకే కేంద్ర మంత్రులకు వివరించారని గుర్తు చేశారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రానికి కావాల్సినంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు

# ఆగి ఉన్న లారీనీ ఢీకొన్న ఆటో... ఇద్దరికీ గాయాలు...

**జనసముద్రం న్యూస్ జూలై 29 హుజురాబాద్**

ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొన్న ఘటన శంకరపట్నం మండలం తాడికల్లో జరిగింది. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన భాష బోయిన రాకేష్ వేములవాడ దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో రోడ్డు పక్కన నిలిచిన లారీని సోమవారం అర్ధరాత్రి ఢీ కొట్టాడు. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న రాకేష్ ,రమణి కి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది వారిని ఆసుపత్రికి తరలించారు.

# దివ్య బాల స్కూల్ లొ ఎన్నికలు



**జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:**

భువనగిరి మండలం అనాజీపురం గ్రామం లొ దివ్య బాల స్కూల్ లొ ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిగా స్కూల్ ఫౌండర్ చైర్మన్ ఆర్ ఇ వి ఫాదర్ కటా రాజులు పాల్గున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి అని తెలిపారు మరియు స్కూల్ కరస్పాండెంట్ చిన్నప్ప గారు మాట్లాడుతు ప్రజా స్వామ్యం లొ ఓటు చాల విలేవైనది అని తెలిపారు, విద్యార్థులు రాజకీయంగా ఎదగలి అని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమం లొ ప్రిన్సిపాల్ సౌజన్య గారు మట్లాడుతు ఎన్నికలు గెల్పుందిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని తెలిపారు ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గున్నారు.

# నాగుల పంచమి పచ్చల కట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు భువనగిరి పట్టణంలో నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరు రాజు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని అతి పురాతన పెద్ద దేవాలయం శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి వారీ ఆలయంలో ఈరోజు నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగా ఈరోజు పుట్టలో పాలు పోసి వారు కోరిన కోరికలు స్వామివారి అనుగ్రహంతో నెరవేరాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, కప్పగంతుల ప్రవీణ్ శర్మ పుట్టపాక భీష్మ శర్మ దర్గా ఈ దేవేందర్ మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# వరంగల్ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలు సందర్శన.

- పాల్గొన్న వ్యవసాయ అధికారి రాజ్ కుమార్.



**జనసముద్రం న్యూస్ జులై 30 ఎల్కతుర్తి.**

ఎల్కతుర్తి మండలంలోని పెంచికల్పేట,వల్బాపూర్ గ్రామాలలో ఏరువాక కేంద్రం వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయభాస్కర్,నాగభూషణం, విశ్వతేజ, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తో కలిసి పంట క్షేత్రాలను సందర్శించారు.వీరు మొక్కజొన్నలో, పత్తిలో రసం పీల్చు పురుగుల బెడద ఉందని గ్రహించారు. మొక్కజొన్నలో కొత్తగా బ్లాక్ టిప్స్ గుర్తించారు వీటి నివారణకు రైతులకు సస్యరక్షణ పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రావణ నాగపంచమి జంటనాగేంద్ర స్వామి ఆరాధనా.

- సంతాన ఫలదాయకం జంటనాగేంద్ర స్వామి పూజ
- ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి.



**జనసముద్రం న్యూస్ జులై 30 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) సోమవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం వర్షఋతువు శ్రావణమాసం ప్రథమ మంగళవారం నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) ప్రత్యేక పూజలలో కళాశగనాధిపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామికి పంచామృత సహిత రుద్రాభిషేకం, జంట నాగేంద్ర స్వామివారికి అష్టోత్తర బిల్వార్చన, సాముహిక అర్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య అర్చక సంఘం మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. వల్భాపూర్,చుట్టూ పక్కన గ్రామాలలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జంట నాగేంద్ర స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు,తదనంతరము ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి వేదఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, సభ్యులు పాలనీ రామారావు,కొండ సదానందం,మహేందర్, విజయశ్రీ, రమాదేవి, కావ్య,స్వప్న, శ్రీదేవి, సుష్మిత,లయశ్రీ, వీణా,రమ, సరోజన భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 1 న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) ధర్నాను విజయవంతం చేయండి.

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 30**

మహాబూబబాద్ జిల్లా లో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఆగస్ట్ 1 న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, బలాష్టి రమేష్ , తునికి దేవేందర్ రాజు లు ఉపాధ్యాయులను కోరారు మహబూబాబాద్ లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరిస్తూ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి ) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామనీ అన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు , బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ప్రక్రియను పూర్తి చేయాలని,



అర్హత లేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు , ఉపాధ్యాయుల , పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని కోరారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహారించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ ల జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, యూఎస్ పీసీ జిల్లా, మండల నాయకులు పి మంజుల, జి సంజీవ, ఉపేందర్, భిక్షపతి, ఎస్ రామలింగారెడ్డి, కె రాజశేఖర్, నరసింహ స్వామి , కె వెంకటేశ్వర్లు, సురేష్, భీముడు, శ్రీనివాస్ , నాగరాజు , శ్రీనివాస్ , కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు..

# షీ టీం భరోసా సెంటర్ సహకారంతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

- మహిళలు మరియు బాలికల భద్రత పై అవగాహన సదస్సు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 30**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం మరియు మహబూబాబాద్ షీ టీం భరోసా సెంటర్ సహకారంతో మహిళలు మరియు బాలికల భద్రత పై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మాయిలు తెలిసి తెలియక చేసిన పొరపాట్లు జీవితంలో కోలుకోని దెబ్బతీస్తాయని, కావున అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతిరోజు అమ్మాయిలు తమకు అందమైన జీవితాన్ని ఇచ్చిన తల్లిదండ్రుల కష్టాన్ని ఆలోచిస్తూ తదనుగుణంగా మంచి చదువులు చదివి జీవితంలో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సునంద షీ టీం ఎస్సై మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో ఉండే విద్యార్థులు శరీరంలో జరిగే మార్పులను గమనిస్తూ వాటిని ఆధీనంలో ఉంచుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు, అలా కాకుండా తప్పుడు ఆలోచనలు వస్తే జీవితం మొత్తం నాశనం అవుతుంది అని తెలిపారు. గుడ్ టచ్ బ్యాడ్ టెస్ట్ ల పై ప్రతి విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలని, డ్రెస్సింగ్ సెన్స్ కూడా ఉండాలని, ప్రతి అమ్మాయి అబ్బాయితో మాట్లాడేటప్పుడు కనీసం రెండు మీటర్ల దూరం పాటించాలని, పబ్లిక్ ప్రదేశాలలో అమ్మాయిల ప్రవర్తన జుగుప్సకరంగా ఉండరాదని చెప్పారు.






అమ్మాయిలు సోషల్ మీడియా వల్ల జరిగే సంతోషం కంటే అనర్ధాలే ఎక్కువ కాబట్టి వాటిని వాడకుంటేనే మంచిదని సూచించారు. చాలామంది అమ్మాయిలు 18 సంవత్సరాల కంటే ముందే అబ్బాయిలతో ప్రేమ పేరుతో వివాహాలు చేసుకుని ప్రస్తుతం పడరాని ప్లాట్లు పడుతున్నారని తెలిపారు. ఆర్థిక స్వాతంత్రం కోసం అమ్మాయిలు ఆరాట పడాలి కానీ ప్రేమ పేరుతో జీవితాన్ని ఆగం చేసుకోవద్దన్నారు. తెలియక ఎవరైనా తప్పు చేసిన ఆ తప్పును తెలుసుకొని కచ్చితంగా మారాలి కానీ ఇదే నా జీవితం అని కృంగిపోవద్దన్నారు. ఫోక్సు కేసులు ప్రస్తుతం అనేక నమోదవుతున్నాయి అంటే చాలామంది అమ్మాయిలు మోసపోతున్నారని అర్థం. చివరిగా తప్పును సరిదిద్దుకుంటే మీ జీవితం బాగుంటుంది అని గుర్తు పెట్టుకోవాలన్నారు. మీకు ఏ విధమైన సమస్యలు ఎదురైనా షీ టీం ను వెంటనే సంప్రదించాలని సమస్యలు పరిష్కరించుకోవాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన భరోసా సెంటర్ ఎస్సై ఝాన్సీ గారు మాట్లాడుతూ చాలా మంది మహిళలు, బాలికలు తెలిసి తెలియక తప్పులు చేసి తర్వాత బాధపడుతూ భరోసా సెంటర్ ను సంప్రదిస్తున్నారని అలా కాకుండా తప్పులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆడ పిల్లపై ఉందని చెప్పారు. ఒకవేళ అనుకోకుండా ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మీరు ధైర్యంగా భరోసా సెంటర్ ని సంప్రదించాలని మీకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే కాకుండా మీకు భవిష్యత్తులో అలాంటి ఇబ్బందులు కాకుండా మార్గదర్శనం చేస్తామని చెప్పారు. కొందరు అనుకోని పరిస్థితుల్లో చిక్కుకొని బయటపడలేక ఇబ్బంది పడుతూ చివరికి మా దగ్గరికి వస్తారని, అలా కాకుండా ముందే ప్రతి విషయాన్ని ప్రతి నిర్ణయాన్ని జాగ్రత్తగా తీసుకుని జీవితంలో ఇబ్బంది పడకుండా ఉండాలని తెలిపారు. ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ హెడ్ కానిస్టేబుల్ సుప్రజా మాట్లాడుతూ మానవ రవాణా అనేది చాలా పెద్ద నేరమని చిన్న పిల్లలను యువతను పెద్దవారిని సైతం మానవ రవాణా చేసే వ్యక్తులు ఉండాలని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు పిల్లలను రవాణా చేసి బిచ్చగాళ్ళుగా, బాల కార్మికులుగా మారుస్తున్నారని, యువతను సైబర్ నేరాలు చేసే విధంగా ఉసిగొల్పి వారి జీవితం ఇబ్బందుల పాల్ చేస్తున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎవరికైనా అలాంటి వ్యక్తులు తారస పడితే మా యూనిట్ ని సంప్రదించాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె స్వాతి, సీనియర్ అధ్యాపకులు కుమార్ స్టూడెంట్ కౌన్సిలర్ బి శ్రీను అధ్యాపక బృందం సాదిక్ అ అలీపర్వీన్ బేగం చొప్పరి శ్రీనివాస్, రవి కిరణ్ సురేందర్ రియాజ్ నవీన్ సరిత భార్గవి స్వరూప కళాశాల సిబ్బంది పూర్ణిమ రవి శ్రావణ్ భాగ్యలక్ష్మి లక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ఓసి క్లబ్ గా చలామణి అవుతున్న ప్రభుత్వ క్లబ్ తక్షణ స్వాధీనంకై సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు 3 మూడు రోజులపాటు దీక్షలు

- ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడి ని జయప్రదం చేయండి
- సిపిఐ శాఖ కార్యదర్శి సహాయ కార్యదర్శుల సమావేశంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పిలుపు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 30**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణంలోని శాఖ కార్యదర్శి మరియు సహాయ కార్యదర్శు ల సమావేశం నాగిలి యాకమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఓసి క్లబ్ ను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు ముఖ్యంగా జులై 31 నుండి మూడు రోజులపాటు రిలే దీక్షలు చేస్తున్నట్టు అన్నారు ఆగస్టు 4 న కలెక్టరేట్ ముట్టడి ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు 50




కోట్లు విలువచేసే పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ క్లబ్ ను గత బిఆర్ఎస్ హయాంలో అక్రమంగా కబ్జా చేయాలని కొంతమంది ప్రజాప్రతినిధులు చూశారన్నారు 2014 లో కౌన్సిలర్లుగా గెలిచి వాటికి సంబంధించిన వివరాలు అన్నింటిని బయటికి తీసి కబ్జా కాకుండా నాటి నుండి నేటి వరకు మున్సిపాలిటీ సమావేశంలో మరియు ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ఉద్యమించామన్నారు కరపత్రం ద్వారా పట్టణ ప్రజలందరినీ అది ముమ్మాటికి ప్రభుత్వ క్లబ్ అని తెలిసే విధంగా ఉద్యమాలు నిర్వహించామన్నారు ప్రభుత్వ క్లబ్ ను ఎవరు కబ్జా చేయకుండా ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ ఎమ్మెల్యే కలెక్టర్ ఎంపీ, మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ క్లబ్ ను స్వాధీనం చేసుకొని ప్రజల కోసం బహుళ అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మూడు రోజుల పాటు దీక్షలు ఆగస్టు 4న చలో కలెక్టరేట్ ముట్టడిని వందలాదిగా సిపిఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ నర్రా శ్రావణ్ నాగెల్లి యాకమ్మ, ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మందశంకర్ ఎర్రోజు పద్మ ఆలేటి మహేష్ నాంచారి దాసు అల్లి వేణుగోపాల్ రెడ్డి చిలువేరు వికాస్ తోట రమేష్ మెతుకు కుమార్ రవిచంద్రబోస్ ఐలయ్య బోల్ల భద్రయ్య పద్మ బొమ్మెనలాలు తండా శ్రీనాథ్ బల్లెం శ్రీకాంత్ నటరాజ్ ఎండి రఫీ ఎండి షంషీర్ వీరేందర్ సునావత్ బాలు డి రమేష్ ఉప్పలయ్య కూరాకుల పాల్ తదితరులు

# బిటి రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.30) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ నూతనంగా వేస్తున్న బిటి రోడ్డు పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఘట్కేసర్ మున్సిపాలిటీలో 100 ఫీట్ల బిటి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని,ఘట్కేసర్ నూతన హంగులతో చూడబోతున్నాం అని తెలుపుతూ,రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణ ముందర ఉన్న షెడ్లు స్వచ్ఛందంగా తొలగించుకోవలని కోరారు,అదేవిధంగా బస్టాప్ ఆవరణలో వర్షం దాటికి ఏర్పడిన గుంతలని నిన్న రాత్రి మట్టి పోపించి మార్మతులు చేయడం జరిగింది అని తెలుపుతూ,ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,మైనారిటీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ యద్దీన్,యువ నాయకులు రాజు,బాల్ రెడ్డి,విజయ్,భాస్కర్,హెచ్ఆర్డిసి ఇంజనీర్ డిపార్ట్మెంట్ వారు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ అన్ని గేట్లు ఎత్తివేత: పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆడ్లూరి లక్ష్మణ్

- శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ కు భారీ వరద
- నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు
- ప్రస్తుత నీటిమట్టం 587.60అడుగులు
- సాగర్ కు 2,55,811 క్యూసెక్కుల ఇన్ ఫ్లో





**జన సముద్రం న్యూస్ జూలై 30.నల్గొండజిల్లా.నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్ కు వరద పెరగడంతో ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లను 5 మీటర్లు ఎత్తుకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి.ఆడ్లూరి లక్ష్మణ్.తోలుతా రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేయగా ప్రస్తుతం మొత్తం 26 గేట్ల ద్వారా నీరు కిందికి వదులుతున్నారు ఇన్ ఫ్లో 2.55 లక్షల క్యూసెక్కులుగా ఉంది. 18 ఏళ్ల తర్వాత జూలైలోనే గేట్లు ఎత్తడం ఇదే తొలిసారి సాధారణంగా ఆగస్టు తర్వాత గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తుంటారు

# కార్యకర్తని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.30) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పొట్నగారి శివ ఇటీవల ప్రమాదానికి గురికాగా, మంగళవారం రోజున పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న శివని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.అనంతరం డాక్టర్ తో మాట్లాడడం జరిగింది.వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన తుంగతుర్తి రవి

- విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి
- హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం,మెస్ చార్జీల పెంపు హర్షనీయం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.30) జనసముద్రం న్యూస్**





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబు తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను, విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను,నిత్యం పెడుతున్న ఆహార పట్టికను,తరగతి గదులను పరిశీలించారు.విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,గురుకుల విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ,నాణ్యమైన ఆహారం,మంచి పోషకాలు అందించేందుకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు.మేడిపల్లిలో సుమారు 480 మంది విద్యార్థులు ఉన్నారని,పాఠశాల ప్రిన్సిపాల్ సీసీ కెమెరాలు ఏర్పాటు,ఐమాక్స్ లైట్లు,వీక్లీ ఫోగ్గింగ్,వాటర్ ట్యాప్స్,శానిటేషన్,ఏర్పాటుకు కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీదేవి, ప్రణయ్, నాగరాజు, శ్రీకాంత్, ఉపేందర్, సాయి, అజయ్, ఉపాధ్యాయబృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరోల్ పోలీస్ స్టేషన్ మరియు మరిపెడ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

- జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపిఎస్
- పెండింగ్ కేసులు, రికార్డుల పరిశీలన, సిబ్బందికి సూచనలు






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 30

మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపిఎస్ సిరోల్ పోలీస్ మరియు మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా , రికార్డుల నిర్వహణతో పాటు నామినల్ రోల్ (నామినెల్ రోల్), ప్రాపర్టీ రూమ్ (ప్రాపర్టీ రూమ్) ను సమీక్షించారు. అంతేకాక, స్టేషన్ పరిసరాలను తిరిగి పరిశీలించారు, శుభ్రత మరియు భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, కోర్టు కేసులు, లాంగ్ పెండింగ్ కేసులను పరిశీలిస్తూ, విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విచారణలో ఏవైనా సందేహాలుంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని రెండు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ లకు సూచించారు. పోలీస్ సిబ్బందికి ఉన్న సమస్యలను తెలుసుకొని స్పందించారు. ప్రత్యేకంగా మరిపెడ లో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ నీ పరిశీలించీ స్టేషన్ ఆవరణలో స్వయంగా ఎస్పీ మరియు తొర్రూర్ డిఎస్పి కే కృష్ణ కిషోర్ మొక్కలు నాటడం జరిగింది, మరియు స్టేషన్లో సీజుడ్ వెహికల్స్ ని/క్రైమ్ వెహికల్స్ నీ పరిశీలించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది అన్నిరకాల విధులను తెలుసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా ఉండాలని సూచించారు. వివిధ విభాగాల్లో మెరుగైన పనితీరు చూపి జిల్లా పేరు మెరుగుపడేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, 24ఐ7 అందుబాటులో ఉండి శాంతి భద్రతలు కాపాడేలా విధులు నిర్వహించాలని సూచించారు.

**నేర నివారణపై దృష్టి:**

హిస్టరీ షీట్ సస్పెక్టు లు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాలపై కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. నేరాల నివారణకు, విచారణకు కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, వీటి ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహించాలని చెప్పారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో సీరోల్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీ జి. సంతోష్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. రాజ్ కుమార్, డి సి ఆర్ బి సిఐ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుళ్లు రేణుక, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. మరిపెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది సర్కిల్ ఇన్సెక్టర్ రాజ్ కుమార్ ఎస్ హెచ్ ఓ సతీష్ ,మంగ్యా నాయక్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ అనిల్ కుమార్ రాజశేఖర్ సతీష్ సాయికిరణ్ స్వామి వెంకన్న తదితర సిబ్బంది ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

- కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



జనసముద్రం న్యూస్ జూలై 29 హుజురాబాద్

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు అలాగే కమలాపూర్ కి 12 లక్షల విలువగల 49 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కనకయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులతోపాటు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# గుడుంబా పట్టివేత,

జనసముద్రం న్యూస్, భీమారం జులై 30:



ప్రభుత్వ నిషేధిత నాటు సారా (గుడుంబా) ను పట్టుకున్నట్లు భీమారం ఎస్సై కె. శ్వేత తెలిపారు, భీమారం ఎస్సై కె. శ్వేత తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన కుంసోత్ వెంకటేష్ అనే వ్యక్తి ఆటోలో గుడుంబా తరలిస్తున్నాడని ముందస్తు సమాచారం రావడంతో భీమారం పోలీస్ సిబ్బంది ఆటోపై నిఘా వేసి భీమారం ఎస్సీ కాలనీ వద్ద ఆటో పట్టుకున్నట్టు, ఆటోలో 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు,

## పనుల్లో ఎందుకు అలసత్వం.అధికారుల పై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 30

కూకట్పల్లి మెట్రో పార్క్ వద్ద ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయంలో.ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్ ఎన్ డి పి .జి హెచ్ ఎం సి. హెచ్ఎ ఎం డీ ఏ అధికారులతో నియోజకవర్గంలోని సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాళాలు.డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోని 103 కోట్లు నిధులు కేటాయించామని. కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసహన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో అలాగే భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని. మరియు కేపిహెచ్బి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కేపిహెచ్బి డివిజన్లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని. కెపి హెచ్ బి లో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుంది. 1800 హాస్టల్స్ ఉన్నాయి. ఎలాంటి పర్మిషన్ లేవు. టౌన్ ప్లానింగ్ వాళ్ళు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారు. కాంట్రాక్టర్ లు జాప్యం వహిస్తున్నారు వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టండి. అధికారులు ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం ఉండదు. కార్పొరేటర్ల కు గౌరవం లేదు. కూకట్ పల్లి కి ఫండ్ విషయంలో లో అన్యాయం జరిగింది. పక్క నియోజక వర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారు అని ఆరోపించారు. బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ ,శ్రీశ్రీ నగర్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80% పూర్తి చేసుకున్నామని అలాగే వాటర్ వర్క్స్ పనులు 90% పూర్తి చేసుకున్నామని ఆనాడు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే మంగళవారం నాడు నాడు నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు... ఎక్కడైనా నిధులు ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ ,నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని. అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు ,పగుడాల శిరీష బాబురావు,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్. మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , పగడాల బాబురావు , మరియు ఇంజనీరింగ్ ,వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ ఎస్ ఎన్ డి పి ,జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు...

## లభ్యదారులు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలు నిర్మాణం.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల్ గ్రామం హుస్సేన్ నగర్ లో ఇంద్రమ్మ ఇల్లు పదిమందికి మంజూరు తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ మా ఎమ్మెల్యే సంజయ్ ఆధ్వర్యంలో ఇల్లు లేని ప్రజలకు మంజూరు చేయించి నిర్మానికి ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇల్లు గ్రామం హుస్సేన్ నగర్ చెందిన సయ్యద్ చోటి బి సాధుల్లా పదిమంది పనులు ఇండ్లు పని చేయిస్తున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాధన ఫిర్దోస్. తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్. తాజా మాజీ ఉప సర్పంచ్ షేక్ షాదుల్లా. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పులుల దినోత్సవం,

జన సముద్రం న్యూస్, భీమారం జులై 30:



అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని అటవీశాఖ అధికారులు భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు (చిత్రలేఖనం) పోటీలో నిర్వహించారు, పోటీలలో గెలుపొందిన



విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా విద్యార్థులకు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. సుధాకర్ అడవుల గురించి అడవులలో ఉండే వన్యప్రాణుల గురించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి. రాజవ్వ, బీట్ ఆఫీసర్లు శ్రీకాంత్, శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, తిరుపతి, కవిత, జ్యోతి పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన మందుబాబు ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే అర్ధరాత్రి హల్ చల్

- నల్గొండ పోలీస్ స్టేషన్ ఎదుట అర్ధరాత్రి కలకలం
- మద్యం మత్తులో స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నం
- విరోచిత పటిమతో కాపాడిన పోలీసులు



జన సముద్రం న్యూస్ జూలై 30. నల్గొండ జిల్లా

నల్గొండ పట్టణానికి చెందిన రావిళ్ళ నరసింహ (40)మద్యం మత్తులో పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తూ అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నం చేయడం సంచలనంగా మారింది రాత్రి 11 గంటల సమయంలో డీవీకే రోడ్డులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నరసింహ రక్తంలో 155 ఎంజి /100 ఎం ఎల్ ఆల్కహాల్ శాతం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు దీంతో తనపై కేసు నమోదు అవుతుందన్న భయంతో 11:30 గంటలకు నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి తన శరీరంపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశారు విధుల్లో ఉన్న హోంగార్డ్ ప్రవీణ్ అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఒక్కసారి మంటలు చెలరేగాయి వెంటనే కానిస్టేబుల్ అంజద్ బెడ్ షీట్ తో మంటలు ఆర్పి సిబ్బందితో కలిసి నరసింహను హాస్పిటల్ కి తీసుకెళ్లారు ఈ ఘటనతో పోలీసులు నరసింహ పై విధులకు ఆటంకం కలిగించాడని ఆత్మహత్యాయత్నం చేశాడని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు వన్ టౌన్ సి ఐ ఏ రాజశేఖర్ రెడ్డి తెలిపారు

## కుమ్మరి కులానికి ఆణిముత్యం బొడ్డుపల్లి సైదులు

- జిల్లా శాలివాహన కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :బిబి

తెలంగాణ యోగ టీచర్ కో ఆర్డినేషన్ కమిటీ ( టివైపిసిసి) నుండి రామన్నపేట మండలం పరిధికి చెందిన రామన్నపేట కుమ్మరి సంఘం కన్వీనర్ బొడ్డుపల్లి సైదులు గారికి తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఘన సన్మానం. యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా శాలివాహన కుమ్మరి సంఘానికి చెందిన బొడ్డుపల్లి సైదులుకు తెలంగాణ యోగ టీచర్ కోఆర్డినేషన్ కమిటీ నుండి బెస్ట్ యోగా టీచర్ అవార్డు అందుకున్నందుకు అతని అభినందిస్తూ... ఇంకా మరెన్నో అవార్డులు తీసుకోవాలి అని తన భుజం తట్టి ప్రోత్సహించారు. తదనంతరం బొడ్డుపల్లి సైదులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ , జిల్లా కార్యవర్గం గుమ్మడిల్లి భాస్కర్, తాడూరు ఆంజనేయులు డిసిఎం, బలరాం, తాడూరి సత్యనారాయణ, చిలువేరు తిరుమలేష్, చిట్టిమల్ల రవికుమార్ సన్మానించారు.

## దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరంలో ఇసుక లారీలట్రాఫిక్ జామ్ తో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు.

- గోదావరి వరదల భయం ఒక ప్రక్క ఇసుక లారీల ట్రాఫిక్ జాములు మరో ప్రక్క.
- భయాందోళనలు చెందుతున్న వరద బాధితులు, ఇతర ప్రజలు.



జన సముద్రం న్యూస్ జూలై 29 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

జూలై, ఆగస్టు నెలలో భద్రాచలం నియోజకవర్గం ప్రజలు గోదావరి వరదల భయంతో ఆందోళన చెందుతుంటారు. వరదల వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు వరదల సమయంలో ముందు జాగ్రత్తగా గ్రామంలో ఉన్న ఎత్తయిన ప్రాంతాలకు వెళుతుంటారు. ఈ అవకాశం లేనివారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రదేశాలలో కాలం వెళ్లబుచ్చుకుంటారు. ఇది ఇలా ఉండగా వరద ముంపు ప్రాంతాల నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షిత ప్రాంతాలకు మూట, ముల్లెలు సర్దుకొని వేరొక చోటకు ప్రయాణమవుతున్న వరద బాధితులు, ఇతర ప్రయాణికులు, ఇసుక లారీల ట్రాఫిక్ జాముల కారణంగా అనేకచోట్లపలు ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లులు తగలబడి జనం ఏడుస్తుంటే ఇంటి వాసాలు ఎత్తుకెళ్లినట్లుగా వరద ముంపులతో ప్రజలు తమ ఆస్తులు కోల్పోతుంటే ఇదే సందుగాఇసుక లారీ లుట్రాఫిక్ జాములతో వరద బాధితులను ఇబ్బందులు పెట్టడం గోరుచుట్టు పైరోకలి పోటుగా ఉంది. వరద ప్రాంతాలలో ట్రాఫిక్ జాములు చేస్తు ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నలారీలను కట్టడి చేయవలసినదిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి,

జనసముద్రం న్యూస్, జైపూర్ జూలై 30:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు అందుకు తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ అన్నారు, మంగళవారం రోజున జైపూర్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలలో సానిటేషన్, భోజన పట్టిక ను పరిశీలించారు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థినీయులకు ఈవ్ టీజింగ్ & అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేసిన... "సీఐ హేమ సుందర్ రావు"..

**- పట్టణంలో ఆకతాయిలవల్ల అసభ్యకరమైన అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి**

**- 24/7 మీకు అందుబాటులో ఉంటాను, రైల్వే కోడూర్ అర్బన్ సీఐ హేమ సుందర్ రావు**

**అన్నమయ్య జిల్లా జూలై 30 జన సముద్రం న్యూస్**

అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణంలో గవర్నమెంట్ బాలికల స్కూల్ మరియు జూనియర్ కళాశాల.. చిట్వేల్ రోడ్డు రైల్వే కోడూరు అర్బన్ సీఐ హేమ సుందర రావు, కళాశాల విద్యార్థినులకు రోడ్డు ప్రమాదాలు,



సైబర్ క్రైమ్ అవేర్నెస్ మరియు ఈవ్ టీజింగ్

అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగినది. ఎవరైనా పోలీసు వారి నిబంధనలు ఉలంగించిన యూపీజింగ్, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్, నేరాలు, మోసాలు, మహిళలు చిన్న పిల్లలపై జరిగే నేరాలు గురించి తెలిసిన వెంటనే డయల్ 100 ,112, 181,1098,1930 మొదలగు టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారంఅందించాలన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థినీయులు మరియు కళాశాల ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొన్నారు. పిల్లలకిఅవగాహన కల్పించినందుకు విద్యార్థినీయుల తల్లిదండ్రులుసిఐహేమసుందర్‌రావుకుఅభినందనలు తెలియజేయడమైనది అంటూ చెప్పుకొచ్చారు..

# ఆంధ్ర- ఒడిశా సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది

**జన సముద్రం న్యూస్,జూలై 30**

అల్లూరి జిల్లా సోమవారం నుంచి మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహణ నేపథ్యంలోవారోత్సవాలువిజయవంతానికిమావోయిస్టులు, వీటిని భగ్నం చేయడానికి పోలీసులు ఎవరి వ్యూహాలు వారు రూపొందిస్తున్నారు. మావోయిస్టులు వారోత్సవాలు నిర్వహణపై ఇప్పటికే మారుమూల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, వీటిని నిలువరించడానికి భారీ ఎత్తున బలగాలతో జల్లెడ పడుతున్నారు. గత 32 సంవత్సరాలుగా జూలై 28 నుంచి ఆగస్టు మూడు వరకు అమరవీరుల వారోత్సవాలను మావోయిస్టులు నిర్వహిస్తారు. ఏడాది కాలంలో ఉద్యమ పోరాటంలో మరణించిన మావోయిస్టులకు ఘన నివాళి అర్పిస్తుంటారు. ఇదే తరహాలో ఈ ఏడాది కూడా వారోత్సవాలు నిర్వహించాలని, ఉద్యమ పోరాటంలో మరణించిన కుటుంబాలకు ఓదార్పునిస్తూ, కొత్త నియామకాలకు మావోయిస్టు అగ్ర నేతలు ప్రాధాన్యమిస్తున్నట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.విజయవంతానికి వ్యూహాత్మక అడుగులు తూర్పు కనుముల్లో సీపీఐ మావోయిస్టు పార్టీ అమరవీరుల వారోత్సవాల విజయవంతానికి

వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రధానంగా ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నేతలు అమరులయ్యారు. మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, వందల సంఖ్యలో దళ సభ్యులు అమరులయ్యారు. ఉద్యమంలో వీరోచితంగా పోరాడి మరణించిన అమరులకు నివాళి అర్పించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది. శాశ్వత,



తాత్కాలిక స్థూపాల నిర్మాణంతో పాటు పాత స్థూపాలను రంగులతో అలంకరించి అమరులకు నివాళిఅర్పించాలనిమావోయిస్టుపార్టీ నిర్ణయించినట్టు తెలుస్తున్నది. అలాగే సరిహద్దు గిరిజన గ్రామాల్లో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గ్రామ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. మావోయిస్టు అమరుల కుటుంబాలను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని పరామర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

**సరిహద్దు అడవుల్లో గాలింపు**

మావోయిస్టు పార్టీ చర్యలు, వారోత్సవాలను భగ్నం చేసేందుకు ప్రత్యేక పోలీసు బలగాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్నాయి. ఇప్పటికే సుమారు ఐదు కంపెనీల ప్రత్యేక పోలీసు బలగాలు పది రోజులుగాఏవోబీసరిహద్దుఅడవులనుగాలిస్తున్నాయి. ఏపీఎస్పీ, గ్రేహౌండ్స్ దళాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆయుధాలను ఉపయోగిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రధానంగా కూంబింగ్ పార్టీలు నైట్ విజన్లు, డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నాయి. కూంబింగ్ పార్టీ చుట్టూ మూడు కిలోమీటర్ల మేరకు మావోయిస్టు పార్టీ కదలికలను గగనతలం నుంచి పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఓ వైపు అడవుల్లో గాలిస్తూనే మరోవైపు బాంబ్ స్క్వాడ్ బృందాలతో ప్రధాన కేంద్రాలు, రహదారులను తనిఖీ చేస్తున్నారు. మావోయిస్టు యాక్షన్ టీం సభ్యులు సంచరించేందుకు అవకాశమున్న కేంద్రాల్లో 24 గంటలుపోలీసులువాహనతనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టుహిట్‌లిస్టులోఉన్నవ్యక్తులు వారోత్సవాలు ముగిసేంత వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. వీఐపీలు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతంసరిహద్దు గిరిజన గ్రామాలు యుద్ధభూమిని తలపిస్తున్నాయి. కాగా వారోత్సవాలు ముగిసేంత వరకు ఏక్షణంలో ఎటువంటి హింసాత్మక సంఘటనలను చూడాల్సి వస్తుందోనని గిరిజనులు భయాందోళన చెందుతున్నారు.

ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు జరగనున్న మావోయిస్టుఅమరవీరుల వారోత్సవాలను

ఎదుర్కొనడానికి చింతపల్లి సబ్ డివిజన్లో పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు చింతపల్లి ఏఎస్ పి నవజ్యోత్ మిశ్రా తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఎస్సైలు సీఐలుకు ఆదేశాలు జారీ చేశామని విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అదే విధంగా డ్రోన్ ఎగరవేసి మావోయిస్టుల కదలికలను కూడా గుర్తించే చర్యలు చేపట్టామని, గ్రేహౌండ్స్ మరియు స్పెషల్ పార్టీ బలగాలతో విస్తృతంగా గాలింపు చర్యలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

## పోస్టర్లు విడుదల చేసిన విద్యార్థి సంఘం నాయకులు

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 30**

ఆగస్టు 4,5,6,తేదీలలో నంద్యాల నగరంలో జరుగు పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు..

చిలమత్తూరు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ మాట్లాడుతూకేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని



అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ,

కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారా లోకేష్ గారు తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు PDSU జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ మరియు మండల నాయకులు అభిషేక్ బాబావలి పాల్గొన్నారు

# ఎంపీ మిధున్ రెడ్డి విడుదల కావాలని ఆంజనేయ స్వామి గుడిలో శివాలయం నందు రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లం భరత్ కుమార్ రెడ్డి అభిషేకం పూజలు

**అన్నమయ్య జిల్లా జూలై 30 జన సముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమంగా అరెస్టయి జైల్లో ఉన్నారు ఆయన విడుదల కావాలని మంగళవారం ఓబులవారిపల్లె మండలం మంగంపేట నీరుంపల్లె ఆంజనేయస్వామి ఆలయం నందు రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లం భరత్ కుమార్ రెడ్డి 101 టెంకాయలు కొట్టి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు.

తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ లేని కేసులో పెద్దిరెడ్డి కుటుంబాన్ని కాక్ష సాధింపు చర్యలో భాగంగానే కూటమి ప్రభుత్వం అక్రమంగా మిథున్ రెడ్డిని అరెస్టు చేసిందని అన్నారు.

మిథున్ రెడ్డి ఆరోగ్యం బాగుండాలని ప్రార్థన నిర్వహించామని ఆంజనేయ గుడిలో శివాలయంలో అభిషేకం మరియు 101 కొట్టడం జరిగింది అని తెలిపారు. ఆయన కడిగిన ముత్యం వలె జైలు నుండి బయటకు వస్తానన్నారు. మంగంపేట గ్రామస్తులు వెంకట్ రెడ్డి రవి శంకర్ రెడ్డి గల్లా శ్రీనివాసులు రాఘవరెడ్డి చంటి దీపక్ రెడ్డి ప్రతాప్



పవన్ రెడ్డి మహేష్ రామకృష్ణారెడ్డి రమేష్ గల లక్ష్మీదేవి రామచంద్రారెడ్డి జ్యోతి రామచంద్ర రెడ్డి దాము హరి శివ రమేష్ నరసింహులు మైనార్టీ నాయకులు ఆజాంఇర్ఫాన్‌వైఎస్ఆర్‌పార్టీకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట జడ్పీటీసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తా–సీనియర్ జర్నలిస్ట్ మధుస్వామి



**ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ జూలై 30**

ఆగస్టు 12 తేదీన జరగనున్న ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సీనియర్ జర్నలిస్ట్ మధుస్వామి వెల్లడించారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ఒంటిమిట్ట మండల జర్నలిస్టుగా20సంవత్సరాలుగావిశేషాలుఅనుభవంఉందన్నారు జర్నలిస్టుగా ఒంటిమిట్ట మండల సమస్యలు తనకు తెలుసు అన్నారు జడ్పీటిసిగా ఎన్నికైతే ప్రజల సమస్యలు మండల సమస్యలు పరిష్కరిస్తానన్నారు

ఒంటిమిట్ట కోదండరాముడు ఆశీస్సులతో బుధవారం కడప జడ్పీలో ఒంటిమిట్ట జడ్పిటిసి నామినేషన్ వేస్తున్నట్టు తెలిపారు సీనియర్ జర్నలిస్టుగా మండల పురోహితునిగా ఒంటిమిట్ట జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

# మదనపల్లి వన్ టౌన్ సిఐ సస్పెండ్..!

## విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 30 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా మదనపల్లె ఒకటవ పట్టణ సిఐ ఏరిసావల్లిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మదనపల్లెలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలపై సీఐ చురుకుగా

స్పందించకపోవడం, విధి నిర్వహణలో..."నిర్లక్ష్యంగా"... వ్యవహరించడం వంటి అభియోగాలపై సీఐ ని జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నుంచి ఇచ్చిన పని అతిక్రమించిన వారిపై చర్యలకు వెనుకాడాదని తెలిసింది..



# అన్నదాత సుఖీభవ" పథకానికి 46.64 లక్షల రైతులు అర్హులు

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ జూలై 30 జనసముద్రం న్యూస్**

అన్నదాత సుఖీభవ పథకానికి 46.64 లక్షల రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అర్హులుగా గుర్తించారు. వీరిలో 46.20 లక్షల కుటుంబాల్లోని రైతులకు ఈ-కేవైసీ పూర్తి చేశారు. ఇంకా 40,346 మందికి ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంది.

కార్డుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక కౌలు రైతుల ఖాతాల్లో ఒకేసారి మొదటి, రెండో విడత నిధులను కలిపి జమ చేస్తారు. కాగా, ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేయనున్నారు.



# మండల కన్వీనర్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు



**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 30**

మండల కేంద్రంలోనీ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో మేరకు ఈరోజు చిలమత్తూరు మండలం మురసలపల్లి పంచాయతీ దోర్నాలపల్లి గ్రామంలో మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పతకాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శ్రీరామిరెడ్డి, వేమనారాయణ,బయపరెడ్డి,కిష్టప్ప, విజయలక్ష్మి,శ్రీరామ్ నాయక్,అంజి గట్టుటి.వెంకటేష్,ఎన్‌శివప్ప, ఈ.మంజు,బొట్టు మూర్తి బి.నాగరాజు,రామకృష్ణప్ప యు రమేష్, వెంకట్రామప్ప, బి.నరసింహులు,శివకుమార్ సి కిష్టప్ప,సి శివప్ప ఎస్సీ సెల్ మండల కన్వీనర్ ఆటోరామాంజి విశ్వనాథ్ రెడ్డి, సురేంద్ర, మంజునాథ్,ప్రసాద్, శ్రీనివాస్, బాలాజీ,చంద్ర, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ కే.సి జన్మదిన శుభాకాంక్షలు

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 30**

2014 జనసేన పార్టీ స్థాపించినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ గారి అడుగు జాడల్లో నడుచుకుంటూ 2016 లో పవన్ కళ్యాణ్ పేరు మీద ఒక కర్ణాటకలో అసోసియేషన్ ప్రారంభించి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు, డొనేషన్స్,మెగా అభిమానులకు సపోర్ట్ గా ఉంటూ సోషల్ మీడియాలో ఎవరికీ లెక్కచేయకుండా పనిచేస్తూ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన నేను ఉన్నానంటూ భరోసా ఇవ్వడం. అనేక ప్రాంతాలలో అఖిల కర్ణాటక పవన్ కళ్యాణ్ ఫ్యాన్సీకి సపోర్ట్ చేస్తూ పవన్ కళ్యాణ్ పైన జనసేన నాయకుల పైన ఎవరే విమర్శించిన నేనున్నాను మీకు అని కర్ణాటక తరపునింకా మాట్లాడిన వ్యక్తి కర్ణాటకలో ఎవరికీ భయపడకుండా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ముందుకు నడిచే వ్యక్తి నా ప్రాణం ఉన్నంతవరకు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తా అని చెప్పిన వ్యక్తి కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ కే.సి జన్మదిన శుభాకాంక్షలు.




# సాగర్ జలాశయానికి కృష్ణమ్మ పరుగులు.

## 18 సంవత్సరాల తర్వాత జులై నెలలో నీటి విడుదల.



**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 30.**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి కృష్ణమ్మ పరవళ్ళు తొక్కటంతో ప్రాజెక్ట్ ఏరియా మొత్తం సుందర కావ్య దృశ్యంగా ఏర్పడింది. నాగార్జునసాగర్ జలాశయం నుండి నీటి విడుదలకు (క్రస్ట్ గేట్లు ఎత్తటానికి ) తెలంగాణ రాష్ట్రానికి చెందిన నీటిపారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ .ఉత్తమ కుమార్ రెడ్డి , మరియు నల్గొండ ఇన్చార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్ తోపాటు స్థానిక శాసనసభ్యులు కందుకూరు జయ వీర్ రెడ్డి పాల్గొన్నారు. నాగార్జునసాగర్ మొత్తం 26 క్రస్ట్



గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న ప్రాజెక్టు అధికారులు. సుమారు 18 సంవత్సరాల తర్వాత జులై నెలలో క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేయటం శుభ పరిమాణం. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి కొనసాగుతున్న వరద. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుత నీటిమట్టం 587.00 అడుగులు.

పూర్తిస్థాయినీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 305.86 టీఎంసీలు.

ఇన్ ఫ్లో 255811 క్యూసెక్కులు. టోటల్ ఔట్ ఫ్లో 199543 క్యూసెక్కులు.

26 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల ఎత్తు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న ప్రాజెక్ట్ అధికారులు.

## ఏ ఓ బి లో ఈ నెల 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాలు

**అల్లూరిజిల్లా చింతపల్లి,జనసముద్రం న్యూస్,జూలై 30**

ఏ. ఓ. బి.లో ఈ నెల 28నుంచి ఆగస్టు 3 వరకూ మావోయిస్ట్ అమరవీరుల వారోత్సవాలు నేపథ్యంలో పోలీసులు అడవులను జల్లెడ పడుతున్నారు కల్వర్టుల వద్ద బాంబు స్క్వాడ్స్ డాగ్స్ స్క్వాడ్స్ తో చెకింగ్ చేస్తున్నారు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు ప్రభుత్వ ఆస్తులను నష్టం వాటిల్లకుండా గట్టి భద్రత నిఘా ఏర్పాటు చేశారు ప్రజా ప్రతినిధులకు సురక్షితమైన ప్రాంతాలుకు వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు

అల్లూరి జిల్లాలో మావోయిస్టు ప్రభావితం అంతగా లేదని మావోయిస్టు లీడర్స్ అందరు హతమైపోయారని అయినను అల్లూరి జిల్లాలో తగు జాగ్రత్త తీసుకుని వెహికల్ చెకింగ్ చేస్తూ కొత్తవారిని, అనుమానితులను




ఆరా తీస్తూ వివరాలు సేకరిస్తున్నామని, చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా మీడియాకు తెలిపారు.

## కొప్పునూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి .పాప కుమారి





**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జులై 30.**

మాచర్ల నియోజకవర్గం లోనీ కొప్పునూరు గ్రామం లో మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి .పాప కుమారి ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులతో కలిసి పత్తి పంట పొలాలకు సందర్శించారు. పత్తి పంటల సాగులో గులాబీ రంగు పురుగు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను రైతులకు వివరించారు.

అదేవిధంగా వివిధ పంటలను సాగు చేస్తున్న రైతులు పంటలకు సంబంధించిన పంట బీమాను కట్టుకోమని సూచించారు. కౌలు రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి సి సి ఆర్ సి కార్డులను పొందాలని తెలిపారు.

వివిధ పంటల సాగులో సేంద్రీయ మరియు పచ్చి రొట్టె ఎరువులుయొక్క ప్రాధాన్యతను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం .మార్కండేయులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది బి తులసి నాయక్, జి ప్రతాప్ మరియు కొప్పునూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రచ్చమల్లపాడు గ్రామంలోని సంగం డైరీ పాల కేంద్రంలో జరిగిన 2024-2025 బోనస్ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూలై 30, వెల్దుర్తి మండలం**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు గ్రామంలోని సంగం డైరీ పాల కేంద్రంలో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బోనస్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పాల ఉత్పత్తిదారులు తమ పాల కొనుగోళ్ల ఆధారంగా ఈ బోనస్‌ను అందుకుంటారు.

ఈ కార్యక్రమం సాధారణంగా ప్రతి సంవత్సరం నిర్దిష్ట సమయంలో జరుగుతుంది. సంఘం డైరీ అధికారులు ఈ ఉత్పత్తిదారులు తమ బోనస్ వివరాలను తెలుసుకోవడానికి మరియు స్వీకరించడానికి పాల కేంద్రం అధికారులను సంప్రదిస్తారు. ఈ కార్యక్రమం రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వడానికి మరియు సంగం డైరీతో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమంలో ఉన్న సంగం డైరీ పాల కేంద్రం నందు 2024- 2025 సంవత్సరానికి సంబంధించిన బోనస్ కేంద్రం నందు పాల బట్వాడా మొత్తం10313668/- . దీనిగాను ప్రతి 100రూ.లకు గాను 4రూపాయలు చొప్పున బోనస్ ఇవ్వటం జరిగింది



. బోనస్ మొత్తం 4,12,546/- రూ.లు. ఈ బోనస్ మొత్తాన్ని పాల ఉత్పత్తిదారులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గురజాల సంఘం డైరీ డైరెక్టర్ అయిన పి.శ్రీనివాసరావు అలాగే మేనేజర్ డాక్టర్ శివరామకృష్ణ , డాక్టర్ రవితేజ , సూపర్వైజర్ శివ యామయ్య మరియు సిబ్బంది, పాల ఉత్పత్తిదారులు పాల్గొనడం జరిగింది.

## మదనపల్లి వన్ టౌన్ సిఐ సస్పెండ్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 30:**

మదనపల్లె ఒకటవ పట్టణ సిఐ ఏరిసావల్లిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మదనపల్లెలో ఇటీవలచోటుచేసుకున్న కొన్ని ఘటనలపై సీఐ చురుకుగా స్పందించకపోవడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అభియోగాలపై సీఐ ని జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నుంచి ఇచ్చిన పని అతిక్రమించిన వారిపై చర్యలకు వెనుకాడాడని తెలిసింది.

## టిడిపి శ్రేణులు చర్చించి అధిష్టానం దృష్టికి జడ్పిటిసి అభ్యర్థి పేరు





**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూలై 30**

ఒంటిమిట్ట జడ్పిటిసి గురించి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్రాజు ఆధర్యంలో మండల టిడిపి నాయకులుకార్యకర్తలుఅందరితోచర్చించివారిఅభిప్రాయాలు తీసుకుని అధిష్టానానికి పంపుతామని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు జగన్మోహన్ రాజు తెలిపారు ఒంటిమిట్ట హరిత హెూటల్ లో మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారుఇక్కడ తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తాదని వారి తెలియజేశారు.

అలాగే ఈ కార్యక్రమంలో గజ్జల నరసింహారెడ్డి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఎస్వీ రమణ నామాల వెంకటయ్య ఆలూరు వెంకటసుబ్బయ్య ముద్దుకృష్ణారెడ్డి జై సింహారెడ్డి సురేష్ కుమార్ రాజు శంకరయ్య రాజశేఖర్ లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట జడ్పిటిసి టిడిపి కైవసం చేసుకోకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా-మేడావిజయ శేఖర్ రెడ్డి

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూలై 30**

ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించుకోకపోతేరాజకీయాలనుంచితప్పుకుంటానని తెలుగుదేశం రాష్ట్రపార్టీ అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి వైసీపీ నేతలకు సవాల్ విసిరారు ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక హరిత హెూటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట జెడ్పిటిసి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుయుక్తులు చేసిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు లోకేష్ కు కానుక అందిస్తామన్నారు ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిని గెలిపించుకొని తెలుగుదేశం జెండాను ఎగుర వేస్తామన్నారు అలా జరిగిన పక్షంలో రాజకీయాల



నుంచి తప్పుకుంటానన్నారు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్యమాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీఎంపీటీసీ అభ్యర్థి నామినేషన్ వైసీపీ నేతలు బలవంతంగా లాక్కొని చించి వేశారన్నారు ఈ సంఘటన పత్రిక ముఖ్యంగా ఖండించామన్నారు జరగబోయే జెడ్పిటిసి ఉప



ఎన్నికల్లోతెలుగుదేశంపార్టీఏకపక్షంగాగెలిపించుకుంటామన్నారు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి బాల మునయ్య సుబ్రహ్మణ్యం ఈశ్వరయ్య దిలీప్ రాయల్ వినోద్ రెడ్డి కట్టా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## దీప వెంకట్ అభినవ మదర్ తెరిస్సా" - వి. మాధవి ప్రశంసలు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి (పీలేరు), జూలై 30:**

పీలేరు వివిఎస్ఎన్ సిద్ధార్థ టెక్నో స్కూల్ ఆవరణలో మంగళవారం 'ఏక్ పేడ్ మాకే నాం' కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ వి.మాధవి, ముఖ్యఅతిథిగా హాజరైన స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మరియు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీప వెంకట్‌ను ఘనంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా దీప వెంకట్ మాట్లాడుతూ "స్వర్ణ భారత్‌ట్రస్ట్‌ను 25 సంవత్సరాల క్రితం స్థాపించాము. విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో లక్షల మందికి ఉచిత సేవలందించాము. అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని పిల్లలకు ఇంగ్లీష్ మీడియం ద్వారా సిబిఎస్ఈ సిలబస్ విద్యను అందించాం. తరువాత స్కూల్ మానేసిన పిల్లల కోసం స్టేట్ బోర్డ్




సిలబస్‌తో స్వర్ణ భారత్ విద్యా మందిర్‌ను ప్రారంభించాం. చదువు మానేసిన యువతకు 3 నెలలు, 6 నెలలు, ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఇప్పటివరకు 1,85,000 మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపగలిగాం" అని వివరించారు.

అలాగే ఆమె మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని పెంచుకోవాలి. ఈ కార్యక్రమం ద్వారా మన మాతృభూమికి సేవ చేయడమేకాకుండా,ప్రకృతికిమనకృతజ్ఞతతెలియజేసినవారము అవుతాం" అని పేర్కొన్నారు.

**"దీప వెంకట్ అభినవ మదర్ తెరిస్సా" -వి. మాధవి**

కార్యక్రమ అధ్యక్షురాలు వి. మాధవి మాట్లాడుతూ, "దీప వెంకట్ చేసిన సేవలు అమోఘం. ఆమె సేవా కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. సమాజ సేవ పట్ల ఆమె చూపిన నిబద్ధత ఆమెను అభినవ మదర్ తెరిస్సాగా నిలబెడుతుంది. విద్యా రంగంలో ఆమె చేస్తున్న కృషి అనన్యసామాన్యమైనది"అనిప్రశంసలతోముంచెత్తారు.

**"అడవులు మన భవిష్యత్తుకి జీవనాధారం" - చంద్రశేఖర్**

ఫ్లయింగ్ స్క్వాడ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అడవులు మన జీవనంలో కీలకమైన భాగం.అవినీటిమూలాలు,వాతావరణ సమతుల్యతను కాపాడే రక్షాకవచాలు. ప్రతి వ్యక్తి తాను నివసిస్తున్న భూమిపై కచ్చితంగా ఒక మొక్క నాటాలి. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణం పట్ల బాధ్యత కలిగి ఉండాలి. మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాల కోసం ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించవచ్చు" అని సూచించారు.

చివరగా స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు దీప వెంకట్ చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పొత్తూరు శ్రీకాంత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి రమణ, సీనియర్ బిజెపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుధారాణి, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో సీసీ రోడ్ పనుల పరిశీలన -ప్రజల సమస్యపై హరీష్ బాబు తక్షణ స్పందన.

**బత్తలపల్లి,జన సముద్రం న్యూస్,జూలై 30 :**

ధర్మవరంనియోజకవర్గంలోనిబత్తలపల్లి మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మంగళవారం పరిశీలించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలిస్తూ,

పనుల నాణ్యతపై అధికారులను ప్రశ్నించారు.

ఈ సందర్భంగా, స్థానిక నివాసితులు ఒక ప్రధాన సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.రోడ్డుకు చాలా దిగువన ఉన్న విద్యుత్ డిపి (డిస్ట్రిబ్యూషన్ పాయింట్)కారణంగా,పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారని వారు విన్నవించారు.వెంటనే స్పందించిన హరీష్



బాబు విద్యుత్ శాఖ అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి,సమస్యను వివరించారు.

ప్రజల ఆందోళనను బోధింపజేస్తూ, డిపిని తక్షణమే సముచిత స్థాయికి మోపాలని ఆదేశించారు.



ఈ కార్యక్రమంలోజిల్లాప్రధానకార్యదర్శి ఓబులేష్,మండల అధ్యక్షుడు భాస్కర్,ఆకులేటి వీరనారప్ప,మల్లికార్జున,తాతయ్య,సురేంద్రనాయుడు, రామకృష్ణనాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్ష పర్యటనకు కార్యకర్తలు సన్నద్ధం

**- పి.వి.ఎన్ మాధవ్ జిల్లాపర్యటనను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ప్రారంభం.**

**- ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా విధుల్లో నిలవాలి: హరీష్ బాబు.**

**బత్తలపల్లి, జన సముద్రం న్యూస్,జూలై 30:**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పి.వి.ఎన్. మాధవ్ ఈ నెల 31వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాకు తొలిసారి పర్యటించనున్న సందర్భంగా, ఈ పర్యటనను ఘనంఘా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో బీజేపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి.

ఈక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, మంగళవారం,బత్తలపల్లి మండల కేంద్రంలో ఒక విశేష ప్రణాళికా సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పి.వి.ఎన్. మాధవ్ జిల్లాపర్యటనను పురస్కరించుకుని నిర్వహించాల్సిన స్వాగత



కార్యక్రమాలు,ర్యాలీలు, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు,వాహన సదుపాయాలు మరియు స్థానిక నాయకత్వంతో సమన్వయ అంశాలపై సమగ్రంగా చర్చించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ,

పి.వి.ఎన్.మాధవ్‌రాష్ట్రానికినాయకత్వంవహించనున్న తొలి పర్యటన ఇది.ఈ సందర్భంగా మన జిల్లా నుండి పార్టీ శక్తిని,నియమిత శైలిని, క్రమశిక్షణను వారు ప్రత్యక్షంగా చూడగలుగుతారు.ప్రతి కార్యకర్త



తగిన బాధ్యతతో వ్యవహరించి కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు ముందుండాలి అని అన్నారు. అలాగే,పార్టీ బలోపేతానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి,ప్రజలతో బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ పర్యటన మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలోజిల్లాప్రధానకార్యదర్శిఓబులేష్,మండలఅధ్యక్షుడుభాస్కర్,ఆకులేటివీరనారప్ప,మల్లికార్జున,తాతయ్య,సురేంద్ర నాయుడు,రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136

JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం ప్రజల కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్





**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,జూన్ 30 :**
ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్ మంగళవారం పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ,ఫైర్ సేఫ్టీ,24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు.ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని,భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్,తహాశీల్దార్ సురేష్ బాబు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన టిడిపి నుండి సి.ఫక్రుద్దీన్, బిజెపి సాకే ఓబులేసు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఎంఆర్ కరీం,జే ఎస్ పి జి.శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో ప్రజలు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 30 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ద్వారక తిరుమల మండలం పరిధి లో వివిధ గ్రామాలకు చెందిన 13మంది లబ్ధిదారులకు 11,92,152 లక్షల రూపాయలుచెక్కులను మంగళవారం నాడు తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావుస్వగృహమునందు ఎమ్మెల్యే అందజేశారు. ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవని వంటిదని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీను, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి ఏపూరి దాలయ్య , జడ్పిటిసి శామ్యూల్, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బా రాము ,సీనియర్ నాయకులు పసుమర్తి శేఖర్ , వివిధగ్రామాలగ్రామపార్టీఅధ్యక్షులు,లబ్ధిదారుపాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 30 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో తెలుగుదేశంపార్టీకుటుంబసభ్యులు పోలిన ఆంజనేయులు ఇటీవలే స్వర్గస్తులయ్యారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించినగోపాలపురంఎమ్మెల్యేమద్దిపాటివెంకట రాజు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , మాజీ ఎంపీపీ ఏపూరిదాలయ్య, ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ , నీటి సంఘం అధ్యక్షులు ఆచంట సోమకేశ్వర రావు ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీ కి అధికారులు, నాయకులు జవాబుదారితనంగా పనిచేయాలి

### ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి మండిపల్లి





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 30**
మంగళవారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితనక్యాంప్కార్యాలయంలోప్రజాదర్బార్నిర్వహించారు . ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు..
ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు..

## డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా 117 బూత్ లో 100% ఇళ్లకు తిరిగి పూర్తి చేసినందుకు బాల కొండ రెడ్డి నీ సన్మానించిన మంత్రి మండిపల్లి



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 30**
మంగళవారం రోజు సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 117 లో డి బాలకొండ రెడ్డి 100% ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి తెలిపినందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. తన క్యాంప్ కార్యాలయంలో పుష్పగుచ్చం ఇచ్చి దుశాలవాతో ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన ఎస్సై రామకృష్ణ



**గాలివీడు జనసముద్రం న్యూస్ జూలై 30**
అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని గాలివీడు మండలంలో గల కేజీ బి స్కూల్ నందు ఎస్సై రామకృష్ణ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలపై అవగాహన, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన, ఈవ్ టీజింగ్ వంటి వాటిపై విద్యార్థులతో చర్చించి వాటిని ఎలా ఎదుర్కోవానే అంశాలపై చర్చించి తగు జాగ్రత్తలు చేశారు.

## చంద్రబాబు నాయకత్వంలోనే ఏపీ స్వర్ణాంధ్ర సాధ్యం

- దేశంలోనే తల్లికి వందనం ఏపీలో ఎంతో గొప్ప పథకం
- ఈ ఐదేళ్ల అభివృద్ధిలో ఏపీ రోల్ మోడల్ కావడం ఖాయం.
- పార్టీకి కష్టపడిన కార్యకర్తలకే పదవులు
- అల్లాపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు శివారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి





**ఓడి చెరువు,జనసముద్రం న్యూస్,జూలై 30:-**
ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండలం అల్లాపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లం శివారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి హాజరైన సందర్భంగాఎమ్మెల్యేపల్లెసింధూరరెడ్డిమాట్లాడారు.
చల్లపల్లి ప్రాథమిక సహకార సొసైటీ భవనం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ఏటా రూ.13 వేలు తల్లి ఖాతాలో జమ చేసే విధంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారనీ కొనియాడారు.
రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాలు అమలు చేస్తూప్రజలకు మంచి సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. పోలవరం అమరావతి రాజధాని నిర్మాణాలు పూర్తి చేసి దేశంలోనే ఏపీ రోల్ మోడల్ గా అభివృద్ధిలో నిలుస్తుందని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన 90% హామీలను నెరవేర్చామని తెలిపారు. దేశంలోనే 4000 రూపాయలు పెన్షన్ అత్యధికంగా ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు.
జగన్ తన ఐదేళ్ల పాలల్లో 3000 పెన్షన్ కూడా ఐదు విడుదలగా పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఒకేసారి నాలుగు వేల రూపాయలు పెన్షన్ ను ప్రతి నెల 1న అందజేస్తుందని తెలిపారు. అంతేగాకుండా పేదలకు కడుపునిండా మూడు పూటల అన్నం పెట్టాలని ఆలోచనతో రూ.5 కే అన్న క్యాంటీన్ ద్వారా భోజన సౌకర్యం కల్పిస్తోందన్నారు. మిగిలిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు.పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 378 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే పల్లి సింధూరరెడ్డినేతృత్వంలోచేపట్టినట్లుతెలిపారు.
ఇప్పటికే 26 కోట్లతో గ్రామాల్లో 600 సిసి రోడ్లు 400 గోకులం షెడ్లు నీటి తొట్టెలు పలు అభివృద్ధి కార్యక్రమాలుఅమలవుతున్నట్లు వెల్లడించారు.
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను వడ్డే ఓపన్న జయంతి వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించి ప్రత్యేక జీవో ఇచ్చిన విషయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తు చేశారు.అదేవిధంగా వాల్మికులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలోప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. ఇన్ని మంచి కార్యక్రమాలను చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు.మా ఊపిరిఉన్నంతవరకుపుట్టపర్తిప్రజలకుసేవలందిస్తాం. పుట్టపర్తి నియోజకవర్గంలో పల్లె కుటుంబంపై ఎంతో నమ్మకంతో విశ్వాసం ఉంచి నన్ను, మా కోడలు పల్లె సింధూర ను అత్యధిక సార్లు గెలిపించి ఈ ప్రాంత ప్రజల కోసం మా ఊపిరి ఉన్నంతవరకు సేవలు అందిస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి పదవులు ఇచ్చి పట్టం కడతామన్నారు. పార్టీకి పనిచేయని వారిని పక్కన పెట్టి తీరుతామని మాజీ మంత్రి వెల్లడించారు. పార్టీకి పనిచేసిన కొల్లం శివారెడ్డికి అల్లాపల్లి సొసైటీ చైర్మన్ గా డి.నారాయణ, జగన్నాథం నారాయణ అలియాస్ బాలు ను సొసైటీ డైరెక్టర్లుగా నియమించినట్లు తెలిపారు.
నూతన చైర్మన్ శివారెడ్డికి,డైరెక్టర్లు నారాయణ, బాలుకు ఎమ్మెల్యే బాల సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్పల్లెరఘునాథ్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం వారి చేత అల్లాపల్లి సొసైటీ సీఈవో రామాంజనేయులు, ఓడి చెరువు ఏ డి సి సి బ్యాంకు వెంకట చలపతి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఓడి చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్బాషారాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్,మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జయ చంద్ర మాజీ జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్ మాజీ జడ్పిటిసి రామలక్ష్మి టిడిపినాయకులుమాజీకన్వీనర్రాజారెడ్డి,జయమ్మ,జాకీర్,జెరిపిటి అంజినప్ప,నిజాంఖాన్, మల్లాపల్లి ఓబుల్ రెడ్డి, మండల టిడిపి తెలుగు అధ్యక్షురాలు సుభాషిని,భాగ్య జీవీ ఆదినారాయణ,గొల్లపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి,కంచి సురేష్,కొత్తసుధాకర్ రెడ్డి,గంట శ్రీనివాస్,జౌళి బాబా,రామానాయుడు, సుధాకర్కృష్ణమూర్తిహనుమంత రెడ్డి,కృష్ణారెడ్డి,ఎద్దుల నారాయణరెడ్డి ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం గవర్నమెంట్ హాస్పటల్లో వికటిస్తున్న పెద్ద ఆపరేషన్లు పై ముగిసిన దర్యాప్తు.






**గోకవరం జనసముద్రం న్యూస్ జూలై 30:**
గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద ఆపరేషన్ లు సక్రమంగా జరగడం లేదని సోమవారం గోకవరం జిల్లా జాయింట్ కలెక్టర్ చిన రాయుడు కి పీజీఆర్ఎస్ లో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గండికోట విష్ణు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తుకు ఆదేశించినజాయింట్కలెక్టర్.జెపద్మశ్రీ ఆధ్వర్యంలోని త్రిసభ్య కమిటీ మంగళవారం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడు గండికోట విష్ణు తన భార్య అనంతలక్ష్మి కి 10 నెలల క్రితంపెద్దఆపరేషన్చేశారనిఆపరేషన్ వికటించిందని పాలకొల్లులో ఒక ప్రైవేట్ ఇన్స్టిట్యూట్లో తిరిగి ఆపరేషన్ చేయించుకోవలసి వచ్చిందని
ఈ విషయంపై సంబంధిత డాక్టర్లని అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని దర్యాప్తు బృందం ముందు హాజరై తన వాంగ్మూలాన్ని వివరించి వ్రాయించి ఇవ్వడంతో దర్యాప్తు చేస్తున్నా విషయం తెలుసుకున్న మరి కొంత మంది బాధితులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని దర్యాప్తు బృందానికి వ్యక్తిగతంగా కలిసి పెద్ద ఆపరేషన్ లు వికటించటం పై వారు పడ్డ బాధలు బృందానికి వివరించారు దీనితో ఏదైనా చెప్పాలను కుంటే లికిత పూర్వకంగా ఇవ్వాలనే దర్యాప్తు బృందం కోరడంతో అచ్యుతాపురం, గుమ్మళ్ళ దొడ్డి, పెంట పల్లి, గరగలంపాలెం, రంప ఎర్రంపాలెం, నెల్లూరు సుమారు 6 మంది పెద్ద ఆపరేషన్ల వల్ల నష్టపోయిన బాధితులు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. బాధితుల యొక్క నివేదికలు తీసుకున్నమని అదే విధంగా సిబ్బందిని కూడా అడిగి విషయాలు తెలుసుకుని నివేదికఉన్నతాధికారులకుఇస్తామనిదర్యాప్తుఅధికారిణి డాక్టర్ జే పద్మశ్రీ తెలిపారు.

## ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### ఆర్టీసీ బస్టాండ్ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్





**ధర్మవరం,జనసముద్రం న్యూస్,జులై 30:**
ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత,తాగునీటి సదుపాయం, ప్రయాణికులకు ఏర్పాటు చేసిన టికెట్ కౌంటర్లు, సైకిల్ స్టాండ్, మరుగుదొడ్ల నిర్వహణను తదితర ప్రాంతాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి తగు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ బస్టాండ్నుమరింతశుభ్రంగాఉంచాలనిఆదేశించారు. నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించి, సంబంధిత అధికారులకు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు సమృద్ధిగా ప్రతిరోజు అందుబాటులో ఉంచుతున్నారా ?, బస్సులు రాక,పోక తెలిపే షెడ్యూలు, నిర్ణీత సమయానికి బస్సులు వస్తున్నాయా ? మరుగుదొడ్లు పరిశుభ్రంగాఉంటున్నాయా ?..అని ప్రయాణికులను కలెక్టర్ ఆరా తీయగా వారు అంతా బాగుంది సర్ అని బదులిచ్చారు.వృద్ధులు, మహిళలు,శారీరకంగా వైకల్యంఉన్నవారికిప్రత్యేకంగామౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆర్టీసీ డిపో ను ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సుల మైలేజ్ విషయాన్ని ఆరా తీశారు.డిపో మెరుగైన నిర్వహణకై కొన్ని సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, తహశీల్దార్ సురేష్ బాబు,డిపో ఇంచార్జి సికిందర్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు ఇచ్చిన ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది.. స్వగ్రామం ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ జూలై 30**
మంగళవారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు.
ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలుస్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించి, ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.





ఈకార్యక్రమంలోభాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంలతో సత్కరించి సన్మానించారు..

# నేడు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ప్రత్యేక అన్నదానం





**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జులై 30**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో పెద్ద ఓరంపాడు రాళ్లచెరువు పల్లి, పాపిరెడ్డిపల్లి మూడు ప్రధాన గ్రామ పంచాయతీల మధ్యన వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కాశీనగరం అప్పారావు సర్కిల్ నందు నేడు 30-07-2025 బుధవారం రోజున ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం సహాయ సహకారాలతో ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య, ఫుడ్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ పుల్లగంటి సిద్ధమ్మ జాతీయ ప్రధాన రహదారి ముక్క వారి పల్లె జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం నందు ప్రత్యేక విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఇలాగ ఎవరైనా అన్నదానం చేయవలసిన దాతలు సేవాగుణముతో క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి ఒకవారంరోజులుముందుగా నమోదు చేసుకోవాలని తెలిపారు

970310575 5,7386101853, 7893603901,9440883354.

# బాల బాలికలకు సైబర్ క్రైమ్ మరియు సైబర్ క్రైమ్ లోన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




**జనసముద్రం న్యూస్,జూలై 30 , ఏలూరు జిల్లా**

భీమడోలు మండలం ఎం ఎం పురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో బాల బాలికలకు సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ క్రైమ్ లోన్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లోన్ అమౌంట్ అవసరం ఉండి ఏ విధమైన తాకట్టు పెట్టలేని వారు ఈ సైబర్ ఫ్రాడ్ లోన్స్ కి ఎక్కువ గురవుతున్నారు. అనగా ఆండ్రాయిడ్ ఫోన్లోని ప్లే స్టోర్ లో నుండి తెలియని లింకు క్లిక్ చేయడం ద్వారా యాప్ ఇన్స్టాల్ చేసుకుని అక్కడ అడిగిన తమ యొక్క వ్యక్తిగత సమాచారం మొత్తం అనగా జీతం ఎంత ,ఆధార్ కార్డు నెంబర్, పాన్ కార్డు నెంబర్ ,బ్యాంక్ అకౌంట్ నెంబర్, సెల్ఫీ మరియు కెమెరా యాక్సెస్ గ్యాలరీ యాక్సెస్ కాంటాక్ట్ నెంబర్స్ వంటి అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇచ్చేస్తున్నారు . ఈ ఇన్ఫర్మేషన్ తీసుకున్న వాళ్లు లోన్ ఇచ్చిన అమౌంట్ వడ్డీతో సహా పూర్తిగా వచ్చిన కూడా ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బుల కోసం లోన్ తీసుకున్న వ్యక్తిని అనేక రకాలుగా వేధిస్తున్నారు. అనగా ఆ వ్యక్తి యొక్క కాంటాక్ట్స్ నెంబర్స్ అందరికీ వీరి పేరు మీద వీరి ఫోన్ నెంబర్ నుండి అశ్లీల చిత్రాలు మాటలు అశ్లీల ప్రచురణాలు పంపడంతోపాటు వీరి యొక్క గౌరవం భంగం పరిచే విధంగా వీరిని దొంగల గాను రేపిస్టులుగాను శాడిస్టులు గాని భయంకరమైన రోగస్తులుగాను ఇతని గురించి సందేశాన్ని అందరికీ పంపిస్తున్నారు వ్యక్తి మొబైల్ స్విచ్ ఆఫ్ చేసి పెట్టుకున్నప్పటికీ ఈ సైబర్ నేరగాళ్లు సందేశాలు పంపించడం ఆపటం లేదు కనుక తెలియని యాప్స్ ఇన్స్టాల్ చేసుకునే ముందు మరియు మన వ్యక్తిగత సమాచారం ఇచ్చే ముందు ఎంతో జాగ్రత్తగా ఉండాలి మరియు ఇలాంటి నేరాలు పాల్పడితే వారి కి రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని సచివాలయం మహిళా పోలీసులు కమల సుజిని మరియు లక్ష్మీ సుజనా తెలియజేశారు మరియు బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాలకు వచ్చే విద్యార్థులను విద్యార్థులు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పడం జరిగింది అనంతరం పాఠశాల సిబ్బందికి శక్తి యాప్ గురించి మరియు అదే విధంగా పనిచేస్తుంది ఆపద సమయంలో అది ఏ విధంగా ఉపయోగపడుతుంది ఈ యాప్ లో ఉండే సమగ్రత సమాచారం గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు.డి ప్రసాద్ , సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ అరుణ మరియు ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ భూములను రక్షించండి.

**- తప్పుడు కాగితాలను పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి-**

**- బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ పోలె విష్ణు**

**జూలై 30 (జనసముద్రం న్యూస్ చింతపల్లి)**

నల్లగొండ జిల్లాలో చింతపల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతము ఈ మండలంలో విద్యా, వైద్యము మరియు ఉపాధి మొదలగు వసతులలో చాలా వెనుకబడినది. ఈ కారణంతో మా చింతపల్లి మండలం, వింజమూరు గ్రామ పంచాయతీకి. కొంత మంది మౌళిక వసతులు కల్పించి ఈ ఊరిలో విద్యా, వైద్యం మరియు ఉద్యోగాలు కల్పించగలమని సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఏర్పాటు చేసి, ఈ సొసైటీ ద్వారా మా గ్రామానికి చెందిన ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు చెందిన వింజమూరు గ్రామ శివారు సర్వేనెం. 752/అ, 751/8, 761/1, 762/2, 763/2 మొత్తం విస్తీర్ణం ఎ.29-32 గుంటల భూమిని అతి తక్కువ ధరకు సేకరించి సొసైటీ ద్వారా బిల్డింగ్స్ కట్టించి 2-3 సంవత్సరాలు కార్యక్రమాలు చేసి ఆ సొసైటీని మూలన పడవేసినారు. 1991లో ఏర్పాటు చేసిన సొసైటీ బాడిమరియుసభ్యులుకొంత మంది చనిపోయినారు. మొదట సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా భూమిని సేకరించి అట్టి భూమిని సొసైటీ పేరు మీద చేయించినారు. పాసు పుస్తకములు సొసైటీ పేరు మీద ఇచ్చినారు. ప్రస్తుతము కొంత మంది సొసైటీ భూమిని మహ్మద్ పర్వేజ్ పేరు మీద చేయించినారు. కాని ఇట్టి సొసైటీ భూమిని వ్యక్తుల పేరు మీదకు మార్చటానికి వీలులేదు. ఆ సొసైటీలో ఉన్న వ్యక్తులు చనిపోవడం వలన వాళ్ల యొక్క వారసుల నుండి ఏలాంటి తీర్మాణం లేకుండా వ్యక్తి పేరు మీద యం.డి. పర్వేజ్ కు పాసు పుస్తకము ఇచ్చినారు. తండ్రి పేరు వద్ద సాగర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అని వ్రాసినారు. డా.సజ్జాద్ గారు సొసైటీ పేరు మీద ఉన్న సర్వేనెం. 751/8/2 లో ఎ.2-10 గుంటల భూమిని వింజమూరు గ్రామానికి చెందిన యాచారపు యాదయ్య, తండ్రి మల్లయ్య,కు విక్రయించినాడు. ఈ రెండు ఎకరాలు యాదయ్య రెండు కోట్లకు దళారులకు అమ్మినాడు. మిగతా 27 ఎకరాల 22 గుంటల భూమిని రూ. 63,00,000/- అక్షరాల ఆరువది మూడు లక్షలకు ఎకరం చొప్పున మమహ్మద్ పర్వేజ్ అమ్మినారు. ఈ విధముగా మోసపూరితంగా సొసైటీ భూములు కాజేసి కోట్లు



సంపాదిస్తూ గ్రామానికి ఏలాంటి సహాయం చేయడం లేదని, కావున సదరు వ్యక్తులపై చర్యలు తీసుకొని, దళితులకు పట్టాలు ఇచ్చి న్యాయం చెయ్యాలని చింతపల్లి తహసీల్దార్ కి బాధితులు పిర్యాదు చేశారు. సివిల్ మ్యాటర్ లలో తలదూరుస్తున్న ఎస్ఐ రాంమూర్తి, బాధితులను బెదిరిస్తున్నారని ఇది సరి కాదని, బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్ట్ అడ్వకేట్ పోలె విష్ణు అన్నారు. వెంటనే సదరు వ్యక్తులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా నాగపంచమి వేడుకలు -పాము పుట్ట ల వద్ద పూజలు

**జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 30 :**

నాగ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మహిళలు పాముల పుట్టల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ శుద్ధ పంచమి రోజున నాగుల పంచమి పండుగను జరపకుంటారు. ముఖ్యంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షతో నిర్వహించే ఈ పండుగను ఉదయమే లేచి తలస్నానమాచరించే పాముల పుట్టల వద్దకి చేరుకున్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని ఆయా గ్రామాలలో పాముల పుట్టల వద్ద, నాగదేవత విగ్రహాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పూజాదికాలు నిర్వహించారు. ఆవు పాలను పుట్టలో పోసి చలిమిడి ముద్దలను నైవేద్యముగా సమర్పించారు. తమ పిల్లాపాపలను చల్లంగా చూడాలని నాగదేవతను వేడుకున్నారు. స్థానిక మల్లన్న దేవాలయములోని నాగదేవతా విగ్రహము, పాముల పుట్ట వద్ద మహిళలు పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారాల దేవస్థానం హరిహర క్షేత్రం కోహెడ లోని జంటనాగదేవత విగ్రహానికి ఆవుపాలతో అభిషేకం గావించి చలిమిడి ముద్దలను నివేదనగా సమర్పించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రజలు నాగుల పంచమి వేడుకలను ఘనంగానూ భక్తీ శ్రద్ధలతోనూ జరుపుకున్నారు.

# డ్రైనేజీ సమస్యలు తెలుసుకొని తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్, ఛైర్మన్ తనయుడు నాగూర్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 30:**

మాచర్ల పట్టణంలోని పలు వార్డులలో తలెత్తిన డ్రైనేజీ సమస్యలను తెలుసుకొన్న మున్సిపల్ కమిషనర్ వేణుబాబు మరియు మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ తనయుడు నాగూర్ తక్షణమే స్పందించి వెంటనే మున్సిపల్ సిబ్బందిచే సైడ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తీపించి సమస్యను పరిష్కరించడం జరిగింది.

దీంతో వార్డు వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఎంపీపీ సాయి శంకర్ ను కలిసిన మండల వ్యవసాయ శాఖ ఏఏఓ, వీఏఏలు, వీహెచ్ఏలు



**జనసముద్రంన్యూస్, జూలై 30, దుర్గి:**

29,8,2025తేదీనపల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మండల కేంద్రమైన దుర్గి లోని ఎంపీపీ ఆఫీసు నందు దుర్గి మండల వ్యవసాయ శాఖ యంఎఓ, విఏఏలు, వీహెచ్ఏలు అందురూ కలిసి దుర్గి మండలం ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని స్టాఫ్అందరూబాగా సహకరించి వివిధ స్కీములు గురించి రైతులకు తెలియపరచి, రైతులకు మేలు చేయమని కోరారు. ఈ కార్యక్రమం నందు ఎంపీపీ సునీత సాయి శంకర్, దుర్గి మండల వ్యవసాయ శాఖ అధికారి, దుర్గి మండల విఏఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

# పంటలలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**పుల్లల చెరువు,జులై 30 జనసముద్రం న్యూస్.**

సాగు చేసే పంటలలో చేసిన పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను ఇంచార్జి వ్యవసాయాధికారి గోపికృష్ణ వివరించారు.మండలంలోని చౌటపాచర్ల,పుల్లల చెరువు 1 గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.

వ్యవసాయశాఖ నందు అమలులో ఉన్న పధకాలు,విత్తన సరఫరా గురించి ఏవో గోపికృష్ణ వివరించారు.పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.పత్తి పంటలోమొదటి40..60రోజులుకలుపుయాజమాన్యం,గులాబీ రంగు పురుగు నివారణకు తగు సూచనలు, జాగ్రత్తలను వివరించారు.

భూసారపరీక్షాఫలితాలఆధారంగాఎరువులయాజమాన్యం, వరి, కంది, మినుము,మిరప పంటలలోవిత్తనం వేసే



దగ్గర నుండి పంట కోతవరకుచేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు,జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి ఏవో గోపికృష్ణ తెలిపారు.

ఈకార్యక్రమంలోఏఈవో మంత్రు కోటేశ్వరరావు నాయక్, రైతుసేవాకేంద్రంవిఏఏఫయాజ్,రైతులుపాల్గొన్నారు.

# నేడు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలంలో సుడిగాలి పర్యటన



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూలై 30**

లక్కిడి పల్లి మండలంలో బుధవారం ఉదయం 10 గంటల నుండి రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సుడిగాలి పర్యటన చేస్తాడని ప్రజలతో ముఖాముఖి, అభివృద్ధి కార్యక్రమాల

**- టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయండి**

**- మండల ఇంచార్జ్ యనమల మదన్మోహన్**

ప్రారంభోత్సవం లో పాల్గొంటారని మండల ఇన్చార్జి యనమల మదనమోహన్ తెలియజేశాడు

**మంత్రి ప్రోగ్రాం వివరాలు**

ఉదయం 10:00గంటలకు లక్కిరెడ్డిపల్లి మూడురోడ్ల సర్కిల్ నుండి చింతకుంటవాండ్ల పల్లె వరకు డోర్ టు డోర్ కార్యక్రమం

ఉదయం 10:45 గంటలకు రెడ్డివారి పల్లి నుండి నందివాండ్ల పల్లె వరకు బీటి రోడ్ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం


ఉదయం 11:00 గంటలకు చింతకుంటవాండ్ల పల్లె త్రాగునీటి బోరు ఓపెనింగ్ కార్యక్రమం11:30గంటలకు ప్రజలను ఉద్దేశించి చింతకుంటవాండ్ల పల్లెలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది

# బాలాజీనగర్ లో ఆగష్టు 3వ తేదీన గోపురం దర్వాజా నిలబెట్టుటకు ముహూర్తం ఖరారు

**జనసముద్రంన్యూస్, జూలై 30**


నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం లోని బాలాజీ నగర్ గ్రామ ప్రజలకు దేవస్థాన కమిటీ తెలియజేయునది ఏమనగా 3.8.2025 తేదీ నాడు అనగా ఆదివారం ఉదయం 9 గంటల 26 నిమిషాలకు గోపురం దర్వాజా నిలబెట్టుటకు ముహూర్తం ఖరారు చేయడమైననది.

ఈకార్యక్రమానికి ముగ్గురు పురోహితులు వచ్చుచున్నారు. కావున ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు దేవాలయ కమిటీ సభ్యులందరూ మరియు మీకు తెలిసిన మండలనాయకులనుఆహ్వానిస్తారనికోరుతూకార్యక్రమాన్ని అందరూ చాలా గొప్పగా జరుపుకోవాలని కోరడమైనది. అలాగే ఆదివారం నాడు ఇంటింటికి 5,000 రూపాయలు ఇవ్వనివారు ఇవ్వవలసిందిగా కోరుచున్నారు. ఇది దేవుని



కార్యక్రమం కాబట్టి అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బాలాజీ నగర్ దేవస్థాన కమిటీ వారు కోరుతున్నారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కి మహిళా ఆత్మహత్య ప్రయత్నం




**జూలై 30 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).**

చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి లక్ష్మిదేవి మంగళవారం రోజు గ్రామంలోని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి తన కుమార్తెతో ఆత్మహత్య కు ప్రయత్నించగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకొని విచారించగా ఆస్తి కోసం తన అత్త తన మరిది తనను మానసికంగా వేధిస్తున్నారని తన భర్త చనిపోవడంతో ఇబ్బందులకుగురిచేస్తున్నారనిమహిళా తెలియజేయడంతో పోలీస్ వారు మరియు గ్రామ పెద్దలు నచ్చ చెప్పడంతో ఆత్మహత్యయత్నాన్ని విరమించినట్లు తెలియజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# పాఠశాల ఆకస్మిక తనిఖీ



**జన సముద్రం న్యూస్ జులై 30:**
పుల్లలచెరువు మండలంలోని ఉమామహేశ్వర ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ1 మహమ్మద్ ఖాసిం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూ ప్రకారం అమలు చేయాలని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నూతన కమిటీ ఏర్పాటు

- హిందూ ధర్మం అందరూ ఆచరణీయం
- హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 30**
దేశ రక్షణకు హిందూ పరిరక్షణకు హిందువుల ఐక్యతకు సదా అందరిలో ఐక్యత కలగజేయడం కోసం అహర్నిశలు అందరూ కృషి చేయాలని అదే సంకల్పంతో ముందడుగు వేయాలని వీహెచ్పీ సత్యం అన్నారు

హిందూ పరిరక్షణలో భాగంగా హిందూ సంఘాలన్నీ హిందువుల ఐక్యత పరమావధిగా ముందుకు సాగాలని ఆయన సూచించారు విశ్వహిందూ పరిషత్ త - దక్షిణాంధ్ర వర్షారంభ ప్రాంతీయ, సమావేశాలు జూలై 26, 27 తేదీలలో నెల్లూరు జిల్లా, కేంద్రంగా జరిగినవి. ఈ సమావేశాలలో వీహెచ్పీ కేంద్ర పెద్దలు, మాన్యశ్రీ సత్యం జి, రాఘవులు , సత్య రవికుమార్ , కోటేశ్వరరావు పాల్గొన్నారు. వీరందరూ హిందువులందరూ ఐక్యతగా ఉండాలని సూచించారు

అన్నమయ్య జిల్లా, విహెచ్పి,-బజరంగ్ దళ్ నూతన బాధ్యతలు స్వీకరించిన వారు
కె వీరారెడ్డి, విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షుడు
వి. వేణుగోపాల్, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్
యు నరేంద్ర, జిల్లా, బజరంగ్ దళ్ సాహసంయోజక్
డి . వెంకటరెడ్డి, విహెచ్పి . జిల్లా సత్సంగ్ సహ ప్రముఖ్
వై విశ్వనాథ్ విహెచ్పి జిల్లా, ప్రసార, ప్రచార సహ ప్రముఖు
ఎస్. మల్లికార్జున్ విహెచ్పి జిల్లా సేవ సహ ప్రముఖ్
పి సుబ్బయ్య, జిల్లా బజరంగ్ దళ్, సహ సంయోజక్
ఏ ఎస్ రంగనాయకులు, విహెచ్పి జిల్లా సహ కోశాధికారి. తదితరులు బాధ్యతలు స్వీకరించారు
ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గుండ్లపాడులో జరిగిన నిశ్చితార్థ కార్యక్రమం పాల్గొన్న దళిత నాయకులు



**జనసముద్రంన్యూస్, జూలై 30, వెల్దుర్తి మండలం**
ది.27-07-2025 ఆదివారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామ కాపురస్తుడైన మాచర్ల గుండ్లపాడు హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ కుక్కమూడి యోహాను కుమారుడు అజయ్ బాబుకు, గుండ్లపాడు గ్రామ కాపురస్తుడైన క్రీస్తు సంఘం పాస్టర్ బ్రదర్ పీరయ్య కుమార్తె మౌనిక కు నిశ్చితార్థ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేనసేన రాష్ట్ర అధ్యక్షులుపేరుపోగు జార్జి, దళిత సీనియర్ నాయకులు పాస్టర్ కడియం అన్నారావు, పాస్టర్ రెవరెండ్ ఆలేటి జోసెఫ్,శ్రీవీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పంగిడిగూడెం వద్ద పోలవరం కుడి కాలవలో మృతదేహం లభ్యం .

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 30 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ఏలూరుజిల్లా ద్వారకాతిరుమల మండలం కొమ్మర గ్రామానికిచెందినపొద్దుటూరుశ్యామ్(25) అనుమానాస్పద మృతి చెందారు. ఈనెల 27వ తారీఖున ఆదివారం ఇంటి నుంచి బయలుదేరి మృత్యువాత పడ్డాడు. పంగిడిగూడెం వద్ద పోలవరం కుడి కాలువలో మృతదేహం లభ్యం కావడంతో సమాచారం అందుకున్న భీమడోలు సిఐ విల్సన్, ఎస్ఐ సుధీర్ ,సుధాకర్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఆలేరు బాలురా ఉన్నత పాటశాల ఉపాధ్యాయులను సన్మానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
ఆలేరుపట్టణంలోజిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో .పీఎం శ్రీ పథకం లో భాగంగా ఆలేరు బాలుర ఉన్నత పాఠశాల ఉత్తమ పాఠశాలగా( జిల్లా మొత్తంలో ఒకే పాఠశాల) ఎంపికైన సందర్భంగా అభినందన వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేశ్రీబీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ( జిల్లా మొత్తంలో ఒకే పాఠశాల) ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపి సన్మానించారు.

# శ్రీ గోదాదేవి సమేత రంగనాయక స్వామిని దర్శించుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జులై.30) జనసముద్రం న్యూస్**
ఘటకేసర్ మండలం ఏదులాబాద్ లోని రంగనాథ స్వామి వారి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా దేవాలయన్ని సందర్శించి గోదాదేవి రంగనాయక స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శనం చేసుకున్న మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే,మాజీ ఎంపీపి,బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులుఏనుగుసుదర్శన్‌రెడ్డి. ఈకార్యక్రమం లో బిజెపి సిపియర్ నాయకులు గోంగళ్ళ బాలేష్,మాజీ వార్డు సభ్యులు,బిజెపి ఉపాధ్యక్షులు బేల సురేష్,స్థానిక బిజెపినాయకులులక్ష్మణ్,మహేష్,బాలుయాదవ్,ఉదయ్,మల్లేష్ ముదిరాజ్,జగదీష్,వేంకటేశ్ మరియు స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టాప్ -5 ర్యాంకులో మాచర్ల నియోజకవర్గం.

- రాష్ట్రస్థాయిలో నిలిపిన శ్రేణులకు అభినందనలు .
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జులై 30.**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జూలై 2న రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వాహణలో మాచర్ల నియోజకవర్గంస్టేట్ ర్యాంకును కౌవసం చేసుకుంది. 175 నియోజకవర్గాల్లో అధిష్టానం నిర్వహించిన సర్వేలోఇంటింటికి టీడీపీని తీసుకుపోవడంలోనూ.., కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంలోనూ.., ప్రజా సమస్యలను పరిష్కరించడంలోనూ మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శ్రేణులు ముందున్నట్లు నివేదికలు తెలిపాయి.

దీంతో సుపరిపాలన కార్యక్రమాన్ని ఎంతో నిబద్ధతతో నిర్వహించి., ప్రజలకు చేరువుగా ప్రభుత్వకార్యక్రమాలనుతీసుకెళ్లేందుకుప్రణాళికబద్ధంగా ఎమ్మెల్యే జూలకంటి కనపర్చిన ప్రతిభకు పార్టీ అధిష్టానం మాచర్ల నియోజకవర్గాని స్టేట్ టాప్-5 ర్యాంకును కేటాయిస్తూ ప్రశంసించింది.

**సుపరిపాలనలో తొలి అడుగు నూతన ఉత్సాహాన్ని తెచ్చింది..!**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వాహణలో రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గం టాప్ -5ర్యాంకులో నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ పత్రికటనలో స్పందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా గత 27 రోజులుగా నిర్వస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంఎంతోవిజయవంతంగానిర్వహిస్తున్నామన్నారు. తనతో పాటు పార్టీ శ్రేణులు గ్రామ, వార్డులలో ప్రతి ఇంటికి తిరిగి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని,అభివృద్ధినివివరించడం జరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న దాదాపు లక్ష, ఒక వెయ్యి, 800 ఇళ్లకు గానూ మంగళవారంతో 97 వేల ఇళ్లకు నేరుగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా చేరుకుని.., ప్రభుత్వం చేస్తున్న మంచిని తెలియచెప్పడం జరిగిందన్నారు.



**ఈ ఘనత ప్రతిఒక్క కార్యకర్తకు అంకితం - ఎమ్మెల్యే జూలకంటి**
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం, రాష్ట్రస్థాయిలో మాచర్ల నియోజకవర్గాన్ని టాప్ -5 లో నిలింపేందుకు పాటుపడ్డ ప్రతిఒక్క కార్యకర్తకు ఈ ఘనతఅంకితమనిఎమ్మెల్యేజూలకంటిప్రశంసించారు . ప్రభుత్వానికి, ప్రజలకు టీడీపీ శ్రేణులు వారధిగా నిలిచి. మై టీడీపీ యాప్ ను సమర్ధవంతంగా సద్వినియోగంపర్చుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జ్ లకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అభినందించారు.

# ప్రతి ఒక్కరికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం.

- బిసి,చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితా
- విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట.
- బాలురుకంటే బాలికలే అన్ని రంగాల్లో రాణించేలా పోటీపడాలి.
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.





**బుక్కపట్నం, జనసముద్రం న్యూస్, జూలై 30:**
ప్రతి ఒక్కరికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. బుక్కపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో కలిసి మంత్రి సవిత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ ను పూర్తిగా గాలికివదిలివేయడంతో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యకు అత్యంత పెద్దపీటవేశారని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలోనే కాకుండా ప్రభుత్వ వసతిగృహాల్లోన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులసంక్షేమంకోసంప్రత్యేకదృష్టిసాధించారన్నారు.రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం అధిక బడ్జెట్ కేటాయించి ఆ వర్గాలను ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పిస్తోందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో పోటీపడి రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యా తోనే ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని,ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని కోరారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో కంటే ఆంధ్రప్రదేశ్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా అత్యధిక నిధులు పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సుమారు 8700 కోట్లు తల్లి ఖాతాలో ఈ నిధులు జమా చేసిందని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులకు వెల్లడించారు.బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడాలని బాలికలు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు.

రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. బుక్కపట్నం మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ తరపున ప్రభుత్వ బిసి వసతి గృహాన్ని మంజూరు చేయాలని అంతేగాకుండా మహాత్మా గాంధీ పూలే వసతి గృహాన్ని నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రత్యేకంగాఆర్థికసహాయసహకారాలు అందించాలని ఎమ్మెల్యేపల్లెసింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ప్రభుత్వం తరపున ముక్కు పట్నంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి సవిత హామీ ఇచ్చారు అంతేకాకుండా మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజరైలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిన సమస్యలను తప్పకుండా నెరవేరుస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు.

అనంతరం అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న హిందూపురం చెందిన పాత్రికేయుడు రాజగోపాల్ కు ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయుల సంక్షేమ నిధుల నుంచి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి సవిత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా సత్య సాయి జిల్లాకు చెందిన ఆ సంఘం ప్రతినిధులు పుల్లయ్య బాబు ఆధ్వర్యంలో ఆర్థిక చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర రెడ్డి, మండల ప్రభుత్వ బీసీ వార్డెన్ లలిత,టిడిపి మండల కన్వీనర్ మల్లి రెడ్డి,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ,బుక్కపట్నం టీడీపీ సీనియర్ నాయకులులక్ష్మీనారాయణ,సుబ్రమణ్యం,గంగాధర్, బాలు,యశోదరాయుడు,మంజునాథ్,సాయికుమార్, టిడిపినాయకులుకార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**
లబ్ధిదారులగ్రామంలో కల్యాణ లక్ష్మీ షాధి ముభారక్ చెక్కులుపంపిణీచేసినకోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట,డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి,కొజన్‌కొత్తూర్,ములరాంపూర్,బర్తిపూర్, వేములకుర్తి,యమపూర్,తిమ్మాపూర్,గోధుర్,ఇబ్రహీంపట్నం గ్రామాలకు వెళ్లి 4,204,872/- నలపై రెండు లక్షల నాలుగు వేళ ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు విలువగల 42 కళ్యాణ లక్ష్మీ షాధిముబారక్‌చెక్కులనుగ్రామాలకువెళ్లిలబ్ధిదారులకు అందించినకోరుట్లఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.

**సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**
కెసిఆర్ ఆడబిడ్డకు పెళ్లి చేస్తే తల్లిదండ్రులకు కష్టం కాకుండా ప్రారంభించినటువంటి కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు

వర్షం కారణంగా లబ్ధిదారులకు కష్టం కాకూడదని లబ్ధిదారుల ప్రతి గ్రామానికి వెళ్లి కల్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు

కెసిఆర్ ఒక మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఇప్పటికీ అదే లక్ష రూపాయలు అందజేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వట్లేదని పేర్కొన్నారు

గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు వచ్చి 10 సంవత్సరలలో రాని కష్టం ఈ 20 నెలలో వచ్చిందని ఆఖరికి యూరియా కూడా సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయలేకపోతున్నారని తెలిపారు



పాసుబుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని యూరియా కొనాలంటే ముందు జింక్ కొనాలని కండిషన్ లు పెడుతున్నారని

సబ్సిడీఇచ్చిరైతులనుఆదుకోకుండాకష్టపేడుతున్నారని గడిచిన పది సంవత్సర కాలంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉండలేదని తెలిపారు

ఒక యూరియా బస్తా కోసం పొద్దున నుండి సాయంత్రం వరకు వేచి చూస్తే అక్కడ పొలంలో ఎవరు పని చేయాలని ఇక్కడ సమయం వృధా చేసుకోని అక్కడ డబ్బులు చెల్లించి పొలంలో వేరే వాళ్లతో పని చేయించాల్సిన కాలం వచ్చిందని

అక్కడ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఏమో ఇస్తున్నామని ఇక్కడ సీఎం ఏమో బీజేపీ ప్రభుత్వం ఇవ్వట్లేదని ఒకరి మీద ఒకరు కాలం గడుపుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు

రైతులపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కొంచెం కూడా ధ్యాస లేదని రెండు పార్టీలు కలిసి రైతులను మోసం చేస్తున్నారని

కెసిఆర్ ఉన్న పది సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని కరెంటు మోటర్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్న అడిగే నాథుడు లేదని తెలిపారు

రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై 100% ప్రజలు తిరగబడతారని తెలిపారు

కెసిఆర్ గారు మూడు నెలల ముందే రైతులకు కావాల్సినటువంటి యూరియా అందుబాటులో ఉంచేవారని తెలిపారు

కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఉన్న నాలుగు లక్షల స్క్వేర్ ఫీట్ గోడౌన్స్ ని కెసిఆర్ గారు గడిచిన పదేళ్ల కాలంలో 24 లక్షల స్క్వేర్ ఫీట్ల గోడౌన్స్ గా చేశారని తెలిపారు

అది రైతుల పట్ల కేసీఆర్ ఉన్న బాధ్యతా అని నీళు ,, కరెంట్, ఎరువులు రైతుబంధు లాంటి పథకాలు ప్రారంభించి పెడితే వీళ్ళకు సరిగ్గా నడపడం కూడా చేతకావట్లేదని తెలిపారు

వచ్చే సాగు కోసమైనా యూరియా ఇతర వ్యవసాయ అవసరాలకు సంబంధించినటువంటి వాటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా 4000 పెన్షన్ ఇవ్వట్లేదని తులం బంగారం ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారని దానికి ప్రభుత్వం సమాధానం తెలపాలని అన్నారు.



# నాగుల పంచమి పూజల్లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గిరి జిల్లా (జులై.30)**
**జనసముద్రం న్యూస్ ఉప్పల్:-**
నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామంతపూర్ డివిజన్లో కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకటరావుప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. స్థానికఆలయంలోవరసిద్ధివినాయకుడు,శివలింగం, సుబ్రమణ్య స్వామి అలాగే జంట నాగులకు పురోహితుడు నవీన్ ఆచార్య ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు నిర్వహించబడ్డాయి. పూజా కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరై నాగదేవతల ఆశీస్సులు పొందారు.

# జన్నారం పట్టణ కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి







- వర్షం పడితే,వారసంత వస్తే పరిస్థితి అధ్వాన స్థితిలో
- మహిళకు పిల్లలకు వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు

**ఖానాపూర్ నియోజకవర్గం,జనసముద్రంన్యూస్ జూలై 30**

పెరుగుతున్న జనాభా సంఖ్య గుర్తించి పొనకల్ గ్రామపంచాయతీ మేజర్ జన్నారం మెయిన్ రోడ్ పరిసరాలలో(ప్రాంతంలోసులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి అంటూ స్థానిక ప్రజలు వాహనదారులు మండల వారసంతకు వచ్చే ప్రజలు కోరుతున్నారు వర్షాకాలం కావడంతో అందులో ముఖ్యంగా మహిళలకు చిన్న పిల్లలకుతీవ్రఇబ్బందికలుగుతుంది అని అంటున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది ఇప్పటికైనా ఈ విషయంపై స్పందించి తక్షణమే రహదారి పరిసరాలలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలి అంటూ స్థానిక ప్రజలు వాహనదారులు వ్యక్తం చేస్తున్నారు.

జన్నారం మండలంలోని ఆర్ అండ్ బి రోడ్ ప్రధాన రహదారి పట్టణంలో ఇరువైపులా మరియు స్థానిక పొనకల్ గ్రామపంచాయతీపరిధి లో అనేక కాలనీలలో గూడెంలలో ప్రజలు ఎక్కువగా పట్టణ కేంద్రంలో సంచరిస్తుంటారు కాబట్టి పరిస్థితి గుంతల మయమై స్థానికంగా విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకి ఇబ్బందికరంగా ఉంది కూరగాయల సంత కావడం మేజర్ గ్రామపంచాయతీలు జన్నారం పొనకల్ తో పాటు అనేక అనుబంధ గ్రామాలు కాలనీలుగూడెములుకూరగాయలసంతమంగళవారంకావడంతోసుమారు15000మందిక్రయవిక్రయాల కుహాజరవుతూ బురుదమయమైన రోడ్లతో గృహనీలు కూరగాయల వినియోగదారులు స్థానిక ప్రజానికం సులబ్ కాంప్లెక్స్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిసి రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి అన్నారు బాదం పెల్లి వైపు వెళ్లే రహదారి ఇరుగ్గా ఉండటం భారీగా గుంతలు ఏర్పడడం చింతలపల్లి రేండ్లగూడ ధర్మారం కిష్టాపూర్ గ్రామపంచాయతీలలో కూడా రోడ్ల పరిస్థితి దుర్భిక్షంగాఉంది అనిస్థానిక గ్రామ ప్రజలు తెలిపారు.

# స్థానిక సంస్థల్లో గెలుపు కోసమే బీసీలతో చర్చలు
## బిఎస్ పి చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య

**జూలై 30 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)**

చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ కోటా విషయంలోచట్టబద్ధతకల్పించకుండాకేవలం ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం బీసీలను మోసం చేయడమే అవుతుంది అన్నారు.ఆర్డినెన్స్ ద్వారా సమస్య పరిష్కారం అయితే అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలతో పాటు అసెంబ్లీ మరియు పార్లమెంటులో 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42% బీసీ రిజర్వేషన్లను షెడ్యూల్ 9లో చేర్చేలాగా కేంద్ర



ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు 42 శాతం బీసీ రిజర్వేషన్లు షెడ్యూల్ 9 లో చేర్చలేము అన్న మాటలను ముదిగొండ మొగులయ్య తీవ్రంగా వ్యతిరేకించారు.బీసీరిజర్వేషన్లుఅమలుచేయలేనప్పుడు EWS రిజర్వేషన్లు ఎలా అమలు చేశారని ప్రశ్నించారు . 10 శాతం లేని అగ్రవర్ణాలకి 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు 50% నీకి పైగా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరు అని నిలదీశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎస్సీ ఎస్టి బీసీ లను ఓట్ల కోసం వాడుకోవడం తప్ప వాళ్లకు ఎలాంటి మేలు చేయవని ఆరోపించారు.బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టి బీసీ లు అభివృద్ధి చెందాలంటే కేవలం బి ఎస్ పి తోనే సాధ్యమని, గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీసీలకు 70 సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బి ఎస్ పి మాత్రమే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా బహుజన వర్గాలు మేల్కొని వాళ్ళ అభివృద్ధి కోసం సంఘటితమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు గాలి ప్రకాష్ చింతపల్లి మండల నాయకులు రామావత్ రమేష్ నాయక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం.
## చొప్పదండి నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు మంజూరు
- రాష్ట్రమంతా పండుగలా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా గోస పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం
- అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తూ సంతోష పెడుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం





**జనసముద్రం న్యూస్ జూలై30 కరీంనగర్ జిల్లా**

గంగాధర మండలం మంగపేట జి.వి.ఆర్ గార్డెన్ లోగంగాధరమండలంలోనివివిధగ్రామాలలబ్ధిదారుల కు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్పమేలాసత్పత్తితో కలిసి అందజేసిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే వాయిస్**

దశాబ్ద కాలం తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.గత 10 ఏళ్లలో ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు.

గతబిఆర్ఎస్ప్రభుత్వంరేషన్కార్డులుఇవ్వకపోవడం తో చాలామంది ప్రజలు పథకాలకు దూరమైనారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో షాపుల ద్వారా 9 రకాల వస్తువులను అందజేసింది.

బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దొడ్డు బియ్యం పంపిణీ చేశారు. దొడ్డు బియ్యం తినలేక ప్రజలు వాటిని అమ్ముకున్నారు.

సామాన్యుడు కూడా సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది.

**మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేసింది.**

మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.

మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఇందుకుగాను ఆర్టీసీకి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు చెల్లించింది.

గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందజేస్తూ ఒక్కో కుటుంబానికి రూ. 1000 నుండి రూ. 2000 వరకు లబ్ధి చేకూరేలా చేస్తోంది.

గత పది ఏళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిన్నరలోనే చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాము. రానున్న మూడున్నరఏళ్లలోఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తాము.

గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరి వేస్తే ఉరి అని చెప్పాడు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను బందు చేస్తామన్నాడు.

నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకే వడ్లు కొనుగోలు చేసింది. సన్న వడ్లకురూ. 500 చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. రైతు భరోసా కింద 9 రోజుల్లోనే 9 వేల కోట్లు పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం రైతు ఖాతాల్లో జమ చేసింది.

గత బిఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60000 ఉద్యోగాలను భర్తీ చేసింది.

చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేయడంతో పాటు,కుడికాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం.

చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి పనితీరు గొప్పగా ఉంది. జిల్లాలోవినూత్నకార్యక్రమాలుచేపడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభినందనలు అందుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని మధ్యతరగతి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారు.

**జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి వాయిస్**

చాలా కాలంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ నిలిచిపోయింది.ప్రజలు రేషన్ కార్డులు కావాలని అడిగి అలసిపోయారు.అధికారుల దగ్గర కూడా చెప్పడానికి సమాధానం లేకపోయింది.

రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.జిల్లాలోని 15 మండలాల్లో 78,500 కొత్త కార్డులు, చేర్పులు రేషన్ కార్డులు వచ్చాయి.జిల్లాలో అత్యధికంగా గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి.రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుండడంతో పేదమధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుంది. గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రావు, తోట సంధ్య,రోమాల రమేష్, సత్తు కనుకయ్య,కర్ర విద్యా సాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి గంగాధర సుదర్శన్,రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముచ్చ శంకర్, చందు, వంగల శ్రీనివాస్,మంత్రి మహేందర్, పానుగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి నియోజకవర్గంలోని పోచంపల్లి మండల కేంద్రంలో నూతన ఆహార భద్రత కార్డులను (రేషన్ కార్డులు) పంపిణీ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన నీటిపారుదల & పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , డి.ఎస్. చౌహాన్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ , జిల్లా కలెక్టర్ హనుమంత రావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఒక కోటి 80 లక్షల నిధులు విడుదల
## -బొంతు శ్రీదేవి యాదవ్ ,చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జులై.30)జనసముద్రం న్యూస్**

చర్లపల్లి డివిజన్ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిధులు అడగగానే తక్షణమే హైదరాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయం నుంచి ఒక కోటి 80 లక్షల రూపాయలు విడుదల చేశారు.ఇట్టి పనులు వారం రోజుల్లో ప్రారంభమవుతాయని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం వారి నివాసంలో మీడియాకు తెలిపారు.చర్లపల్లి డివిజన్లో సమస్యలపరిష్కారానికి మరిన్ని నిధులు వెచ్చించి,చర్లపల్లి డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తామని ఆమె వెల్లడించారు.ఇప్పటికే డివిజన్లో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు,డ్రైనేజీలు,పార్కులు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.రానున్న రోజుల్లో డివిజన్లో పెండింగ్లో ఉన్న సమస్యలను మరిన్ని నిధులు వెచ్చించి



పూర్తి చేస్తామని తెలిపారు.అభివృద్ధి పనులకు నిధులు విడుదలైన సందర్భంగా ఆయా కాలనీలవాసులు రెడ్డి కాలనీలో ఉన్న బొంతు శ్రీదేవి యాదవ్ నివాసానికి వచ్చి ఆమెనుఘనంగాసత్కరించిఅభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర అసహనం
## నాగార్జున సాగర్ పర్యటనకు వెళ్ళే సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పై కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం



**జనసముద్రం న్యూస్ జూలై 30 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్**

షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటల వరకే బేగంపేట ఎయిర్పోర్ట్ కు చేరుకున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్. 10 గంటల వరకు రాని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమను ఉదయం 9 గంటలకే ఎయిర్పోర్ట్ కు రావాలని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డి 10 గంటలకు ఎలా వస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం అసహనం వ్యక్తం చేశారు

ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలస్యంపై మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆగ్రహంతో తన పర్యటన రద్దు చేసుకున్నారు

బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుంచే అలిగి వెళ్ళిపోయిన మంత్రి కోమటిరెడ్డి. వెంకట్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి లేకుండానే నాగార్జునసాగర్ కు హెలికాప్టర్ లో బయలు దేరి వెళ్ళిన మంత్రులు ఉత్తమ్, కుమార్ రెడ్డి. మంత్రి అడ్లూరి లక్ష్మణ్

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

**జూలై 30 (జనసముద్రం న్యూస్ చింతపల్లి)**

చింతపల్లి మండల పరిధిలోని సాయి రెడ్డి గూడెం గ్రామ శివారులో మంగళవారం ఎస్సై తన సిబ్బందితో కలిసి పెట్రోల్ నిర్వహిస్తుండగా ఆ సమయంలో అక్రమంగా ఇసుకతరలిస్తున్నరెండు ట్రాక్టర్లను పట్టుకొని విచారించగా వాటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో 1) AP21BH0022 2) New Holland Tractor 6020 ట్రాక్టర్లు పట్టుకొని డ్రైవర్లు మరియు ఓనర్ల మీద కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్సై



ఎం రామమూర్తి తెలియజేశారు.

# విద్యుత్ షాకుకు గురి అయిన కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థికంగా అండగా నిలిచిన పిట్టల నాగరాజు..



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ప్రతినిధి జూలై 30**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మరియు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సూచన మేరకు మల్కాజిగిరి వినాయక నగర్లో నివాసం ఉంటున్న ఒక సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త జయంతి కుమారునికి ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకిగురై గాయల పాలైనందున అతని వైద్య ఖర్చుల నిమిత్తం 15 వేల రుపాయలు ఆర్థిక సాయం అందియ్యడం జరిగింది...

ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ

మైనంపల్లి అభిమానులకు ప్రతిఒక్క కార్యకర్తకు మైనంపల్లి హనుమంతరావు ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని అన్నారు.

రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేక్షంగా పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తూ అలాగే మైనంపల్లి హనుమంతరావు స్ఫూర్తితో మానవ సేవే మాధవ సేవ అంటూ నేను చేసే ప్రతి సేవ ఆ వెంకటేశ్వర స్వామే నా చేత చేయిస్తున్నాడని నమ్ముతూ ముందుకు వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి పిఎన్ఆర్ గ్రూప్ సభ్యుల సహకారం ఉండడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్ లో నాగ పంచమి సందర్భంగ మహిళల ప్రత్యేక పూజలు

**జనసముద్రం న్యూస్ జూలై 30 కరీంనగర్ జిల్లా గంగాధర**



నాగపంచమి రోజు నియమ నిష్టలతో పూజలు చేస్తే జాతకంలో ఉన్న నాగదోషం తొలిగిపోతుందని,పాముల వలన కలిగే భయం కూడ తొలగిపోతుందని నాగదేవతను ఆరాధించడం వల్ల వైవాహిక జీవితం లో సమస్యలు,సంతానం కలుగడంలో సమస్య నుంచి ఉపశమనం పొందుతారని మధురానగర్ గ్రామంలోని పుట్ట వద్ద మహిళలు,పిల్లలు పుట్టలో పాలు పోయడం వలన నాగదేవతకు సమర్పించినట్లే అనే భావనతో పాలు పోసి నాగమ్మ కి ఇష్టమైన రోజు మంగళవారం కావడంతో నిష్టతో పసుపు,కుంకుమలతో పూజలు చేసి మహిళలందరూ పండుగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram